నవతెలంగాణ
హైదరాబాద్
బుధవారం । 02 ఆగస్టు । 2023

గోల్డ్ మెడల్స్ సాధించిన తెలంగాణ వైద్యులు




నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

మణిపాల్ కస్తూర్బా మెడికల్ కళాశాలకు చెందిన డాక్టర్ సౌమ్య ఎండి పిర్డీఆర్టిస్ట్ విభాగం లో బంగారు పతకాన్ని సాధించింది.అదే విధంగా ఎంఎస్ ఆర్థోపెడిక్ విభాగంలో డాక్టర్. యష్వంత్ గోల్డ్ మెడల్ సాధించారు.ఈసందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన తమకు ఈ గోల్డ్ మెడల్ లభించడం ఎంతో గర్వకారనంగా ఉందన్నారు.తాము ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని వారు పేర్కొ న్నారు. గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ సౌమ్య,డాక్టర్. యశ్వంత్ రెడ్డిలకు తల్లిదండ్రులు శ్రీధర్ రెడ్డి,విజయ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి, సునీతలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నిమ్స్‌లో క్లినికల్ ఫార్మకాలజీ ఓపీ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ హాస్పిటల్‌లో క్లినికల్ ఫార్మకాలజీ, థెరప్యూటిక్స్ విభాగాన్ని డైరెక్టర్ నగరి బీరప్ప సోమవారం ప్రారంభించారు. తద్వారా ఔషధ సమాచారం, మోతాదు సర్దుబాటుతో చికిత్స మార్గదర్శకత్వం, ప్రతికూల ఔషధ ప్రతి చర్యలు, ఔషద పరస్పర చర్యలు, వృద్ధాప్యం, పీడియాట్రిక్స్, ఇతర ప్రత్యేక జనాభాల్లో ఔషధ వినియోగం, యాంటిబయాటిక్స్ వినియోగంపై నిఘా వంటి సేవలను ఈ క్లినికల్‌లో అందించనున్నారు. ఈ సేవలు రోగి ఆరోగ్యం మెరుగుపర్చడానికి ఎంతగానో దోహదపడతాయి. ఓపీ సేవలు (సీపీఅండ్‌టీ) ప్రతి మంగళవారం, గురువారం, శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఓపీ పాత భవనంలోని రూం నెంబర్ 7లో అందిస్తారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ ‹మ్మ సత్యనారాయణ, సీపీ అండ్ టీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ ఉషారాణి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అరుణ, డాక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా బోనాలు

- పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయమైన బోనాల పండుగను సీఎం కేసీఆర్ ఆదేశాలతో దేవాదాయ శాఖ బోనాల పండుగను ఎంతో ఘనంగా నిర్వహించిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. టీఎన్జీవో ఎండోమెంట్ యూనిట్ అధ్యక్షులు బాబు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కమిషనరేట్‌లోని బంగారం మైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ ఉద్యోగులూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఉద్యోగులు అమ్మవారికి డీజే హోరులో తొట్టెలను సమర్పించారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అమ్మవారికి సాంప్రదాయ బద్దంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బోనాల పండుగకు ప్రభుత్వం 15 కోట్లతో రెండువేల ఐదు వందల దేవాలయాలకు అన్ని సౌకర్యాలు కల్పించి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించు కునేందుకు చెక్కుల రూపంలో అందించారన్నారు. దేవా దాశాఖ కమి షనర్ అనిల్ కుమార్, నిజాంబాద్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, జ్యోతి కురాకుల, టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, జగదీష్, ఎండోమెంట్ యూనిట్ అధ్యక్షుడు బాబు శంకర్, నరేష్, వినోద్ రెడ్డి, కార్తీక్‌యాదవ్. సత్యనారాయణ. కృష్ణమా చారి పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, ప్రభుత్వ ఆస్పత్రి ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద బల్కంపేటకు చెందిన రవి కుమార్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరు పత్రాన్ని మంత్రి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. బల్కంపేటకు చెందిన రవి కుమార్ ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత 3 సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ను కలిసి మెరుగైన వైద్యం కోసం సహకరించాలని కోరారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ డబ్బులు మంజూరయ్యినట్లు, తమకు ఆర్థిక సహాయం మంజూరు చేయించిన మంత్రికి రవి కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి తదితరులు ఉన్నారు.

హార్డ్ వేర్ పార్క్ హటావో తెలంగాణ బచావో..

- మహా పాదయాత్ర చేపట్టనున్న టీజేఎస్
- టీజేఎస్ అధ్యక్షులు ప్రొ.కోదండరాం
- పాదయాత ప్రోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హార్డ్ వేర్ పార్క్ హటావో తెలంగాణ బచావో పాదయాత్రను ఆగస్టు 7 తేదీన నాదర్‌గుల్ సెంటర్‌లో ప్రారంభించి ఆదిబట్ల మీదుగా రంగారెడ్డి కలెక్టరేట్ వరకు యాత్ర కొనసాగుతుందని టీజేఏస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దార సత్యం అన్నారు. మంగళవారం ఎంజె మార్కెట్ లోని తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యాలయంలో హార్డ్ వేర్ పార్క్ వ్యతిరేక పోరాట సమితి (జేఏసీ) తెలంగాణ జన సమితి (టీజేఎస్) రంగారెడ్డి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో టీజేఎస్ అధ్యక్షులు కోదండరాంతో కలిసి వారు మహా పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజేఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ధారసత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అవసరానికి మించి 1000 ఎకరాలు వ్యవసాయానికి పనికిరాదంటూ భూసేకరణ చేపట్టారని, ఈ సమస్య అందరికి తెలియచేయడానికే పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఉమ్మడి ఏపీలో జారీచేసిన భూ సేకరణ నోటిఫికేషన్ వల్ల గత 24 ఏళ్లుగా నాదర్‌గుల్, ఆదిబట్ల, ఎం.ఎం.కుంట గ్రామా ల ప్రజలు భూ దోపిడీకి గురయ్యాయని, అప్పటిప్రభుత్వం అవరమున్న భూమిని సేకరించింది కానీ అవసరం లేని భూమిని కూడా అన్యాయంగా ప్రభుత్వ ఖాతాలో చేర్చుకున్నారన్నారు. ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిందని, సమ్మె కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. తెలంగాణలో వరదలపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్. హైకోర్టు అడ్వకేట్ రామేశ్వరరావు. రైతు విభాగం కార్యదర్శి మారబోయిన శ్రీధర్. యువజన సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ కొత్త రవి. మహిళా నాయకురాలు పుష్ప. గ్రేట్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి రామచంద్ర. తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు పెంచాలి



- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ.ఆర్.కృష్ణయ్య
- కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌కు వినతి

నవతెలంగాణ-అడిక్ మెట్

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజే శారు.ఈ సంద ర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27శాతం నుండి 56శాతానికి పెంచాలని ఇందుకోసం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టా లని కోరారు. ఎస్సీ/ఎస్టీలకు జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలు రిజర్వేషన్లు కల్పిం చారు. బీసీ విద్యార్థులకు కేంద్రస్థాయి స్కాలర్‌షిప్ పథ కం, ఫీజు రియంబర్స్ మెంట్ ట్ పథకం జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నట్లు హాస్టళ్ళు, గురుకుల పాఠశాల స్కీములు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు అని తెలిపారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నంద గోపాల్,రాజ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

‘భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు, ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఇటీవల భారీ వర్షాలకు పెద్ద ఎత్తున పంట నష్టంతో పాటు ఇండ్లు కూలిపోయాయని బాధిత కుటుంబాలను వెంటనే అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతు, ప్రజా సంఘాల నాయకుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో రైతు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ రైతు, ప్రజా సంఘాల నాయకులతో నల్గొండ, భూపాలపల్లి, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో తాము పర్యటించి వర్షాలతో అతలాకుతలమైన బాధిత కుటుంబాలను ఓదార్చి, వారితో మాట్లాడి క్షేత్ర స్థాయిలో భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్ లు తెగిపోయి రైతుల పొలాల్లో వేలాది ఎకరాల్లో ఇసుక మేట వేయడం తీవ్రంగా పంట నష్టం జరగడం, ఇండ్లు కూలిపోవడం, అనేక రోడ్లు దెబ్బతినడం, ప్రాణ నష్టం జరిగిందన్నారు. రాష్ట్రంలో రైతాంగం సాగు చేసిన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప తోటలు, కూరగాయల తోటలు దాదాపు 15లక్షల ఎకరాల్లో పంటలు కొట్టుకొని పోయాయని తెలిపారు. పంట నష్ట పోయిన రైతాంగానికి ఎకరానికి కనీసం రూ.30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఉచితంగా ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లు కూలిపోయిన వారికి గృహలక్ష్మి పథకం క్రింద వెంటనే ఇళ్లు మంజూరు చేసి, మరణించిన వారి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి బాధితు లకు అండగా ఉండాలని కోరారు. రాష్ట్రంలో పంటల భీమా పథకం అమలులో లేకపోవడంతో రైతాంగానికి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. ఇప్పటికైనా సర్వే నెంబర్ ఆధారంగా గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని రామారావు డిమాండ్ చేశారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్‌స్పెక్టర్లు



నవతెలంగాణ-బేగంపేట

నూతనంగా పలువురు ఇన్‌స్పెక్టర్లగా మంగళవారం బాధ్యతలను చేపట్టారు. గాంధీనగర్ సీఐగా రవి కుమార్, ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ సీఐగా కొమంయ్య, మహంకాళి సీఐగా కే పరశురాంలు బాధ్యతలను చేపట్టారు. అనంతరం వెస్ట్ మారెడ్‌పల్లిలోని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

-అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎల్.రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని వాహ నదారులకు సూచించారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్‌గా కె ముత్తు



సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ ఇన్ స్పెక్టర్‌గా కె.ముత్తు మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.

కవితను కలిసిన టీఎంయూ నేతలు

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం అంటూ అభినందనలు..



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామంటూ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని తెలంగాణ మజ్దూర్ యూనియన్ పేర్కొంది. మంగళవారం మంచిర్యాల డిపోకు చెందిన యూనియన్ అధ్యక్షులు రాచకొండ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ రాచకొండ ఆశలతలు ఎమ్మెల్సీ కవితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు సోమాజిగూడలో మాట్లాడుతూ కార్మికుల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయాల్లో సైతం బడుగు వర్గాలకు చెందిన నాయకులకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు.బీసీలు అధికంగా నివసించే మంచిర్యాల వంటి ప్రాంతాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని కూరగా ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

దళారీ వ్యవస్థ నివారణకు చర్యలు

- తీగుల్ల పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని, ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని 56 మంది లబ్దిదారులకు రూ. 27లక్షల విలువ చేసే 56 చెక్కులను ఆయన మంగళవారం సితాఫలమండీ లోని క్యాంపు కార్యాలయంలో అందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, రాసూరి సునీత, కంది శైలజ, బిఆర్ఎస్ యువ నేతలు తీగుల్ల కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్ లతో పాటు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ వర్గాల సాధికారత లక్ష్యం



జూబ్లీహిల్స్-నవవతెలంగాణ

నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల, (సీఎస్ఐ) స్టూడెంట్ చాప్టర్, హైదరా బాద్ లో ఉమ్మడిగా సైబర్ సురక్ష కార్యక్రమం యాదాద్రి జిల్లా భువనగిరిలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ రిసోర్స్ పర్సన్స్ మాట్లాడుతూ గ్రామీణ వర్గాల సాధికారత లక్ష్యంగా సైబర్ సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైబర్ భద్రతకు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను వారు ప్రసం గించారు. సైబర్ భద్రతకు సంబంధించిన ప్రాథమిక విషయాలపై విద్యార్థులు అవగాహన పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా తలెత్తిన సైబర్ నేరా ల నుండి తాము ఎలా స్పందించాలో, తమను తాము ఎలా రక్షించుకో వాలో, సమర్థవంతమైన వ్యూహాలను, మెలుకువలను నేర్చుకున్నట్లు తెలిపారు. అదనంగా మెరుగైన డిజిటల్ భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన యాప్ సురక్షిత వినియోగాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నట్లు తెలిపారు.

గోల్నాకను అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతా

తిరుమలనగర్‌ను రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాకను అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. డివిజన్ పరిధిలోనిలోని తిరుమలనగర్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే సమయంలో అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల నగర్‌లో కొత్తగా సీసీ రోడ్డును, డ్రయినేజీ లైన్లు, వాటర్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే పరిశీలించి, జీహెచ్‌ఎంసీ అధికారులు వాటర్ వర్క్స్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారికి సూచించారు. తిరుమల్ నగర్ ను దాదాపు రెండు కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, ఇంకా మరిన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






ఘనంగా నవతెలంగాణ 8వ వార్షికోత్సవం

మీటర్ రీడర్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దోమకొండ సునీల్ కుమార్
- పోస్ట్ కార్డులతో మీటర్ రీడర్స్ కార్మికుల నిరసన



నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని విద్యుత్ మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దోమకొండ సునీల్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మీటర్ రీడర్స్ కార్మికులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు పోస్ట్ కార్డులు రాసి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు దోమకొండ సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ. గత 20 సంవత్సరాలుగా విద్యుత్ మీటర్ రీడర్స్ యాజమాన్యాన్ని నమ్ముకుని విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఇప్పటివరకు యాజమాన్యం ద్వారా ఎటువంటి ఈఎస్ఐ, ఈపీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించలేదు అన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం పర్మినెంట్ కాకుండా మిగిలిపోయిన కార్మికులను యాజమాన్యం తమలో విలీనం చేసుకుంటామని తెలిపి విద్యుత్ సంస్థల్లో కూర్చొని పనిచేస్తున్న వారిని యాజమాన్యం విలీనం చేసుకొని కష్టపడి పనిచేసే కార్మికులను రోడ్డున పడేసారన్నారు.మీటర్ రీడర్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్స్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి అమృతం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేడి యాదగిరి, గుర్రం శ్రీనివాస్, ప్రకాష్ ,వేటూరి వీరయ్య, కొండపు శేఖర్, తదితరులు పాల్గొన్నారు

జియాగూడ ఆధునిక స్లాటర్ హౌస్ నిర్మాణానికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జియాగూడ స్లాటర్‌హౌస్‌ను ఆధునీకరించి నిరుపేదలకు ఉపాధి కలిగే విధంగా కృషి చేస్తానని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. మంగళవారం జియాగూడ ఆరెకటిక సంఘం అధ్యక్షుడు టి నర్సింగ్‌రావు, చర్మకష్ సంఘం అధ్యక్షుడు వి.శశికాంత్ రావు, ప్రధాన కార్యదర్శి పి దర్శన్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా జియా గూడ కమేళాపై ఆధారపడి వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, కమేళాను ఆధునీకరించకపోవ డంతో నానాటికీ సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ఇతర కమేళాలను ఆధునీకరిం చినట్లే జియాగూడ కమేళాను ఆధునీకరించి దానిపై ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకే ట్రస్ట్ చైర్మెన్ దివాకర్ లాల్, ప్రధాన కార్యదర్శి గురుదాస్, ప్రతినిధులు డి హరికిషన్, కే సాయి కుమార్, ఎం రాఘవేందర్, నరేందర్, వి హరిలాల్, జి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎంల నోటిఫికేషన్ రద్దు చేయాలి


- 4న ఏఎన్ఎంల ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం ముట్టడి
- ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలో పని చేస్తున్న రెండవ ఏఎన్ఎంల అందరిని బేషరతుగా రెగ్యులరేషన్ చేయాలని, హేతుబద్ధంగా లేని నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన రాష్ట్ర సచివాలయం ముట్టడించనున్నట్లు హెచ్చరించారు.మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర రెండవ ఏఎన్ ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బడేటి వనజ అధ్య క్షతన అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన నరసింహ మాట్లాడుతూ..రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న హెల్త్ డిపార్ట్ మెంట్ లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిపార్ట్మెంట్ పరీక్షలు పెట్టి అందరినీ రెగ్యులర్ చేశారని, వారికీ జీపీఎఫ్ అకౌంట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు.ఏప్రిల్ 30-2023న జీవో నెంబర్ 16 ప్రకారం రాష్ట్రంలో పని చేస్తున్న 5,554 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారని, అదే మాదిరిగా గత 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్న ఈ రెండవ ఏఎన్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే రెండవ ఏఎన్ఎంల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ, ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్. విజయ కుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, యూనియన్ రాష్ట్ర నాయకులు తన్వీర్ సుల్తానా, పద్మ, పర్వీన్, రాజేశ్వరి, జ్యోతి, పుష్పలత, పాల్గొన్నారు.

కార్పొరేటర్ దీపిక ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పదన భేరి కార్యక్రమాన్ని ఏబీవీపీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కాగా కార్పొరేటర్ దీపిక ఆధ్వర్యంలో మహబూబ్ కాలేజ్ నుండి విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి పెరేడ్ గ్రౌండ్‌లో సభకు జరిగిన కార్యక్రమాలు హాజరయ్యారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా జుట్టు భాస్కర్



నవతెలంగాణ-బేగంపేట

బేగంపేట నూతన ఇన్ స్పెక్టర్‌గా జుట్టు భాస్కర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ఓయూ పోలీస్ స్టేషన్ నారాయణ గూడసీఐగా సేవల ందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభ ద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసు కుంటామని తెలి పారు. బేగంపేటలో పనిచేసిన సీఐ శ్రీనివా సరావు సిటీ బ్రాంచ్ రేంజ్ ఆఫీసుకు బదిలీ చేశారు.

రేపు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 3వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీటీ ఫైబర్‌నెట్ కంపెనీ వారు ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, బోరబండ, టెక్నీషియన్, ఆప్టికల్ ఫైబర్ స్ప్లైజర్ పోస్టులకు జాబ్ మేళా నిర్వహించన్నుట్టు తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ అర్హత ఉండాలని తెలిపారు. వేతనం నెలకు రూ.8వేల నుంచి రూ.13వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు ఒఒఒ.అఅఒ.ప్రశీఆ.అఅ జూశీళ్ఝశ్రీ లో రిజిస్టర్ చేసుకుని హాజరు కావాలని కోరారు. కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూ జరుగనున్నట్టు తెలిపారు. మిగతా వివరాల కోసం 9866465024ను సంప్రదించాలని కోరారు.

బతుకమ్మ కుంటతూము పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-నేరేడ్ మెట్



సఫిల్ గూడ మిని టాంక్ బండ్, బతుకమ్మ కుంట తూమును మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ పరిశీలించారు. ఈ తూము నుండి శారద నగర్‌లోకి నీళ్ల సీపేజ్ అవుతోందనని కాలనీ వాసులు తెలపడంతో వెంటనే స్పందించిన ఆమె ఏఈ. దీపక్‌తో కలిసి ఈ స్థలానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, జీహెచ్‌ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. సిబ్బందితో ఇసుక బస్తాలను అడ్డు కట్ట వేయించి నీరు పోకుండా ఆపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకటేష్, సాగర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ఉపాధ్యక్షులు సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారుల పొడవునా వాహన పార్కింగ్‌లు

- మలుపుల వద్ద ప్రమాదాలకు అవకాశం
- పట్టించుకోని అధికారులు, ట్రాఫిక్ పోలీసులు
- రాకపోకలలతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిళ్ల పరిధిలోని ప్రధాన రోడ్లపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా పార్కింగ్ చేయడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రయాణికులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు. బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌ల పరిధిలో గల ఫిరోజ్ గూడ, గౌతంనగర్ ప్రాంతాలలోని రహదారులకు ఇరువైపులా వాహనాలు నిలపడంతో రాకపోకలు సాగించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా కొందరు వాహనదారులు వారికి ఇండ్ల వద్ద సరైన అవకాశం లేకపోవడంతో బాలానగర్ నుండి ఓల్డ్ ఎయిర్ పోర్ట్ వెళ్ళే రహదారికి ఇరువై పులా భారీగా వాహనాల అక్రమ పార్కింగ్‌కు అడ్డగా మారింది. డివిజన్ ప్రధాన రహదారుల్లో ఒకటిగా ఉన్న ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు



సాగిస్తాయి. రోడ్డుకు ఇరువైపుల వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అక్రమ పార్కింగ్‌కు అడ్డుకట్ట వేయ డంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అధిక సం ఖ్యలో వాహనాలు పార్కింగ్ చేయడంతో రోడ్డు కుంచించుకు పోతోంది. దీంతో వేగంగా వెళ్లేవారు ప్రమాదాలకు గురవుతు న్నారు. అయినా ఏ ఒక్కఅధికారి స్పందించక పోవడంతో వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి కట్టపై వాహ నాలు పార్కింగ్ చేసినా వాహనాలు ఎవరివని కూడా ట్రాఫిక్ పోలీ సులు ఆరాతీయడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అక్రమ పార్కింగ్ విషయాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకోకపోవడంతో వాహనాలను పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నారు. ఉదయం వాకింగ్ చేసే వారు రోడ్డుపై నుంచే వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పనుల పర్యవేక్షణకు వచ్చినా అక్రమ పార్కింగ్‌ను పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ, జరిగేషన్, పోలీసు అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందించడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రహదారులపై వాహనాల అక్రమ పార్కింగ్‌ను నివారించేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు...



ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనా లను రోడ్లపై పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయా వాహ నా లకు చలా నాలు విధించి కేసులు నమోదు చేస్తున్నాం. మొబైల్ టీంల ద్వారా ఎప్పటికప్పుడు ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నాం. వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పార్కింగ్ చేస్తే సహించేది లేదని, ప్రజల రాకపోకలకు అడ్డుగా పెట్టడంతో రోడ్లు ఇరుకుగా మారడంలో ప్రయాణం సాగించడం ఇబ్బందిగా ఉందని వాహనదారులు చెబుతున్నారు. పెద్ద పెద్ద లారీలు, డీసీఎంలు, కార్లు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బి. నరహరి
బాలానగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

వాహనాల పార్కింగ్‌తో అవస్థలు...



ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డు, గౌతంనగర్, ఫిరోజ్ గూడ ప్రాంతాలకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. ఈ ఆక్రమ పార్కింగ్‌తో రోడ్డు చిన్నదిగా కావడం, మూల మలుపు వద్ద అ క్రమ పార్కింగ్ వల్ల ఎదురుగా వచ్చే వాహనా లు కనిపించడం లేదు. ఈ విషయంపై సం బంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుని అక్రమ పార్కింగ్‌కు అడ్డుకట్టవేయాలి. కొన్ని వాహనాలు నెలల తరబడి పార్కింగ్‌లోనే ఉంటున్నా యి. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వాహనాల పార్కింగ్ తర చూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు పోలీ సులకు ఎన్నో మార్లు విన్నవించామని, అయినా పట్టించుకోవడ ంలేదని ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్‌కు అడ్డుకట్ట వేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలి.

కూకట్‌పల్లి ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి.

సెల్ ఫోన్ టవర్లను నియంత్రించాలి

- సీపీఐ (ఎం)మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం129 డివిజన్ పరిధిలోని షాపూర్ నగర్, న్యూ షాపూర్ నగర్‌లలో విచ్చలవిడిగా సెల్‌ఫోన్ టవర్లకు అనుమతులు ఇవ్వరాదని గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్‌కి సీపీఐ(ఎం) సూరారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ డివిజన్ కార్యదర్శి పసుల అంజయ్య మాట్లాడుతూ బస్తీలలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎడాపెడా సెల్ టవర్స్ నిర్మిస్తున్నారన్నారు. చుట్టుపక్కల ఇండ్ల వారు వెళ్లి మా ఆరోగ్యం పాడవుతుంది సెల్ టవర్ పెట్టొద్దు అని అడిగితే మాకు అధికారుల నుండి అన్ని పర్మిషన్లు ఉన్నాయి. ఏం చేసుకుంటారో చేసుకోండి అని జవాబు ఇస్తున్నారు. మీకు ఇచ్చిన అనుమతుల పత్రాలు చూపించమని అడిగితే మీకు చూపించాల్సిన అవసరం లేదు మేము వేల రూపాయలు ఖర్చుపెట్టి అనుమతులు తెచ్చుకున్నామని అంటూ అడిగిన వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు అనుమతులు లేని టవర్స్‌ను తొలగించాలని అన్నారు. విచ్చలవిడిగా టవర్స్‌కు అనుమతులు ఇస్తూ ప్రజల ఆరోగ్యాలను గాలికొదిలిన జీహెచ్‌ఎంసీ అధికారులు సెల్ టవర్ల యాజమాన్యాలు ఇచ్చే లంచాలకు అలవాటు పడి ఎక్కడబడితే అక్కడ ఎలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మురికి వాడలో ఉండే ప్రజలు 60-80 గజాల స్థలం ఉంది ఇండ్ల నిర్మాణం చేసుకుంటాం పర్మిషన్ ఇవ్వండి అంటే మీకు పర్మిషన్ ఇవ్వడం కుదరదు అంటారు. అధికారులు మురికివాడలో సెల్ టవర్స్‌కు ఎందుకు అనుమతులు ఇస్తున్నారో తెలుపాలని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేని సెల్ టవర్స్‌ను తొలగించాలని కొత్తగా మంజూరు చేసే వాటికి చుట్టుపక్కల వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాపూర్ నగర్ శాఖ కార్యదర్శి, రావుల స్వాతి సంతోష్ రెడ్డి, మందాటి నవీన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే



- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయానికి కృతజ్ఞతతో జీడిమెట్ల ఆర్టీసీ డిపో వద్ద మంగళవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఆర్టీసీ ఉద్యోగులు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరువలేనిది అని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎన్నో ఏండ్లుగా పోరాటం ఫలితంగా ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. టీఎస్‌ఆర్టీసీని కాపాడుకోవాలని ప్రజా రవాణాను విస్తృతపరిచి మరింత పటిష్టంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సునీత, ఆర్టీసీ ఉద్యోగులు, బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులూ, మహిళా నాయకులూ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి ధన్యవాదాలు తెలియజేస్తూ... కార్మికులతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో ముందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర మరువలేనిది అని, తమ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎన్నో ఏండ్లుగా పోరాటం ఫలితంగా ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆర్టీసీ ఉద్యోగుల దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.



జలమండలికి మరో ప్రఖ్యాత అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలికి ఈ ఏడాది సైతం అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే 3 అవార్డులు రాగా తాజాగా మరో అవార్డును జలమండలి తన ఖాతాలో వేసుకుంది. ది ఎనర్జీ అండ్ ఎన్విరాన్ మెంట్ ఫౌండేషన్ (ఈఈఎఫ్) వారి 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ అవార్డు – 2023'ని దక్కించుకుంది. ఈ మేరకు ఎండీ దానకిశోర్‌కు ఈఈఎఫ్ ఫౌండేషన్ సీఈవో డా.అనిల్ గార్గ్ సోమవారం లేఖ రాశారు. తాగునీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణలో జలమండలి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికత విధానాలు రూపొందించుకోవడంతో పాటుగా ఐటీ, రెవెన్యూ పరంగా సైతం అధునాతన టెక్నాలజీని జోడిస్తూ అమలు చేస్తుంది. ఈ అవార్డు ప్రదానోత్సవం ఆగస్టు 25న దేశ రాజధాని డిల్లీలోని డా.బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఎండీ దానకిశోర్‌ను హాజరు కావాల్సిందిగా సంస్థ ప్రతినిధులు కోరారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంతో పాటు పునరుత్పాదక శక్తి, నీరు, వ్యర్థాల నుంచి సంపద సృష్టించడం అనే అంశాలపై అక్కడ రెండు రోజుల పాటు జరిగే అంర్జాతీయ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. లక్షలాది మంది ప్రజలకు నాణ్యమైన తాగునీటిని సరఫరా చేస్తూ.. అన్ని రంగాల్లో నూతన సాంకేతికత విధానాల్ని అమలు చేయడం పట్ల జ్యూరీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును ప్రకటించినట్టు సంస్థ ప్రతినిధులు లేఖలో పేర్కొన్నారు. కాగా జలమండలి ఈ ఏడాది ఇప్పటికే 3 అవార్డులు గెలుచుకుంది. మార్చి 18 న వరల్డ్ వాటర్ అవార్డు, మే 1 న ఉత్తమ యాజమాన్య అవార్డు, జులై 5 న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అవార్డులు వచ్చాయి. తాజా అవార్డుతో మొత్తం జలమండలి ఈ ఏడాది 4 అవార్డులు గెలుచుకుంది.

ఆర్కేపురం ఫ్లైఓవర్ పై మరమ్మతులు కాదు... రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- బంగారు నర్సింగరావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



నేరేడుమెట్ డివిజన్ పరిధిలోని ఆర్కేపురం ఫ్లైఓవర్ పై తాత్కాలిక మరమత్తులతో సమస్య పరిష్కారం కాదని, ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నూతనంగా రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) నేరేడ్ మెట్ డివిజన్ కార్యదర్శి బంగారు నర్సింగరావు డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆర్కేపురం ఫ్లైఓవర్ పై గుంతలు పడిన రోడ్డు నూతనంగా నిర్మించాలని గత కొద్దిరోజులుగా సీపీఐ(ఎం) చేస్తున్న ఆందోళన ఫలితంగా మంగళవారం ఆర్కేపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్ పనులు పరిశీలించిన ఆయన మాట్లాడుతూ.. తాత్కాలిక మరమత్తులతో రోడ్డు సమస్య పరిష్కారం కాదని తెలిపారు. ఈ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై పూర్తిగా రోడ్డు నిర్మాణం చేయాలని ఆయన సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన అధికారులకు, ఆందోళనలో భాగస్వాములైన పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దంత పరీక్షలు

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మల్లారెడ్డి హాస్పిటల్ డెంటల్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లాకమిటీ, బాచుపల్లి మండలం కమిటీ సంయుక్తంగా మంగళవారం ప్రగతినగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు ఆగస్టు 1వ తేది ఓరల్ హైజిన్ డే సందర్భం గా ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని సుమారు గా 400 మంది విద్యార్థులకు డెంటల్ వైద్య పరీక్షలు చేసి దంతాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల దంత పరీ క్షల పట్ల మల్లారెడ్డి హాస్పిటల్స్ డెంటల్ ఇనిస్ట్యూట్ ప్రొఫెస ర్ హెచ్‌ఓడీ పరప్పసజ్జనార్, డాక్టర్ స్వాతి మెడికల్ టీం సంపూర్ణ సహకారం అందించి సేవలందించారని ,వారంద రికీ జన విజ్ఞాన వేదిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జేవీవీ ప్రధాన కార్యదర్శి సీహెచ్‌ఎం చారి, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ ప్రశాంత్, బాచుపల్లి మండల జేవీవీ అధ్యక్ష, కార్యదర్శులు జి.అనంత కుమార్, కే శంకర్రావు, సమతా విభాగం కన్వీనర్ జి.రాకి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసింహ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ప్రజలందరి సహకారంతోనే రాజకీయాలకతీతంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ – (బీ)లో రూ.56 లక్షలు వ్యయంతో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులతోపాటు సుభాష్ చంద్రబోస్ నగర్ – (బీ)లో రూ. 4.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 100 కే.వీ ట్రాన్స్ ఫార్మర్‌ను స్థానికులు, అధికారులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం అప్పల నాయుడు, డీఈఈ రూప, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, కమలాకర్, నవాబ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తుంది

- టీపీసీసీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని 2024లో రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వ వైభవం సంతరించుకుని, అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారండివిజన్ దేవేందర్ నగర్, బతుకమ్మ బండ దాదాపు వంద కుటుంబాలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆయన ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరాలనే ఉత్సాహం చూస్తుంటే రాబోయే రోజుల్లో మన రాష్ట్రంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కార్యకర్తల్లో జోష్ నింపారు. బీఆర్ ఎస్ పాల నపై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. సుస్థిర పాలన కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్, బేకరీ గడ్డ ప్రెసిడెంట్ గఫర్, కాంగ్రెస్ యువ నాయకులు దండే రాజు, రాజ్ కుమార్ విశాల్‌పాల్గొన్నారు.

పరిశోధన చేసే అవకాశం కల్పించాలని వినతి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీలో అర్హత కలిగిన విద్యార్థులకు పరిశోధన చేసే అవకాశం కల్పించాలని జేఎన్‌టీయూ హెచ్ జేఏసీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి, అధ్యక్షుడు మంద రంజిత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బలగర్ సందీప్, కార్యవర్గ సభ్యులు అంబటి తేజ, విక్రాంత్‌లు మంగళవారం అడ్మిన్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట్రామ్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేఎన్‌టీయూ హెచ్ యూనివర్సిటీలో పరిశోధన ఔత్సాహిక విద్యార్థులు పరిశోధన ప్రవేశ పరీక్ష దరఖాస్తు సమయంలో కొందరు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ విషయంలో తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించారని పలువురు ఔత్సాహిక విద్యార్థులు ఆరోపణలు చేశారన్నారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పరిశోధక విద్యార్థుల నోటిఫికేషన్ విడుదలై ఎంట్రన్స్ టెస్ట్ కేంద్ర ప్రభుత్వం గుణాత్మక మార్పులు చేయాలని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. జేఎన్‌టీయూఏస్ పరిశోధక ప్రవేశ పరీక్ష అర్హతలు నియమాలను నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుకూలంగా నిర్వహించాలని వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీకి అనుకూలంగానే నిర్వహించాలని వాయిదా పడుతూ వచ్చిందన్నారు. అడ్మిషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ నొ అబ్జెక్షన్ సర్టిఫికెట్ విషయంలో కచ్చితంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల మళ్ళీ తనిఖీ చేసి అర్హత కలిగిన విద్యార్థులకు మాత్రమే పరిశోధన చేసే అవకాశం కల్పిస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం : నందికంటి

నవతెలంగాణ-మల్కాజిగిరి



మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీదర్ అన్నారు. నియోజకవర్గంలోని గౌతమ్ నగర్ డివిజన్‌లో హనుమాన్ పేట్ చౌరస్తా నుండి మంగళవారం నాడు కాలనీ నేస్తం కాంగ్రెస్ హస్తం పాదయాత్ర ప్రారంభించిన డీసీసీ అధ్యక్షుడు, మల్కాజిగిరి నియోజవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే నంది కంటి శ్రీధర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు గురించి ఇంటి, ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, షేక్, సతీష్, హరి శంకర్, జానయ్య, యాదగిరి, వేణు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పెన్షన్ రూ.6000లు ఇవ్వాలి

- వీహెచ్‌పీఎస్

నవతెలంగాణ-మల్కాజిగిరి



వికలాంగులకు నెలకు రూ. 6000 లు పెన్షన్ ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ అన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు ఈ రోజు దివ్యాంగుల మహిళల జాతీయ సదసు కార్యక్రమానికి సంబంధించిన కర పత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఏ.మంగమ్మ విచ్చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ రూ.6000 వేలకు పెంచాలని 2016 చట్టం పకడ్బందీగా అమలు చేయాలని వికలాంగ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలన్నారు. వివిధ డిమాండ్ల పైన ఈ నెల 05వ తేదీన జరిగే మహిళ జాతీయ సదస్సుకు భారీ ఎత్తున తరలి రావాలని కోరుతూ ఈ కరపత్రం ఈవిడదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, విజయ, పర్వింబను జ్యోతి, భవాని, రహిముద్దిం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో మౌలిక వసతులకు పెద్ద పీట

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జలవాయు విహార్ కాలనీలో చేపడుతున్న యూజీడి పైప్ లైన్ నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యూజీడీ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహాదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, సైదేశ్వర్ రావు కాలనీ వాసులు సుబ్బయ్య, ప్రసాద్, సతీష్, శ్రీనివాస్, బిఎం. రావు, తేజారాం, జైన్, కోటయ్య, పిఎస్ నాథ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్‌లోని ప్రైమరీ స్కూల్ శిథిలావస్థలో ఉండి సంవత్సరాలు గడుస్తున్నా స్కూల్ పరిస్థితిని కానీ మరుగుదొడ్ల తలుపులు ఎటువంటి సదుపాయాలు లేకపోవడంతో బాల, బాలికల కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నయని బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్ అన్నారు. ఇప్పటి వరకు మరమ్మత్తులు, నిర్మాణానికి నాంది పలికే నాధుడే కరువయ్యారని, పలుమార్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సమస్యను ఎత్తి చూపినా పత్రికలో ప్రచురించబడిన ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు గాని చేపట్టని అధికార ప్రతినిధులు, సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు. స్కూల్ ముగిసిన తర్వాత స్కూల్ ప్రాంగంలో మందు సీసాలు, బీడీ ముక్కలు, వ్యర్థాలు కనిపించడంతో చలించిపోయిన చెరబండ రాజునగర్ అధ్యక్షుడు సంద్ర సునీల్ కుమార్ తన సొంత నిధులతో కూలీ పోయినటువంటి ప్రహరీ గోడ గేటు నిర్మించారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకుని స్పందించి, పునర్నిర్మాణం చేపట్టాలని నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల చంద్రయ్య, ఎర్రం మహేష్, బుక్కా వేణుగోపాల్, కొత్రబోయిన సాంబయ్య , నందనం దివాకర్ , యంజాల పద్మయ్య , ముళ్ల రామేశ్వం, గంధం ఏసు రాజు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా నాలాపై ర్యాంప్ నిర్మాణాలు

- చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అసలే వర్షాకాలం...వానలు బాగా కురుస్తున్నాయి. వంద నీరు బయటకు వెళ్ళే మార్గం లేక కాలనీలు జలదిగ్బంధనంలో చిక్కుకుని స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో చిన్న పాటి వర్షానికి వరద, డ్రయినేజీ నీరు బయటకు వెళ్ళే మార్గం లేక స్థానికులు విలవిల్లాడుతుంటే కొందరు తమకు అవేమీ పట్టనట్లుగా ఇళ్ళ ముంగిట రోడ్లు, నాలాలను ఆక్రమించి ర్యాంప్ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో వరద, డ్రయినేజీ నీటి సమస్య మరింత జఠిలంగా మారుతోంది. మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ కాలనీలో హౌస్ నెంబర్ 37-276/14/17/ఏ ఎదురుగా డూప్లెక్స్ హౌస్ నిర్మించారు. ఇక్కడ నాలా పైన ర్యాంప్ కట్టడం అదే కాకుండా నాలా పైన ఇసుక కంకర వేస్తూ నాలాను బ్లాక్ చేశారు సదరు యజమాని. దీంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలుకు కాలనీలో నీళ్ల ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని కాలనీవాసులు గగ్గోలు పెడుతున్నా చర్యలు తీసుకునే నాధుడే లేడు. ఆరంభంలోనే ఇలాంటి అక్రమ నిర్మాణాలు తొలగించకపోతే రానున్న కాలంలో వరద నీటి ముంపు సమస్యలు, డ్రయినేజీ సమస్యలు పెరిగే అవకాశముందని స్థానికులు వేదన వ్యక్తం చేశారు. రోడ్లు, నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే నాలా ,రోడ్డు ఆక్రమిత నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ తదితరులు ఉన్నారు.
నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరేడ్‌మెట్



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : బీఆర్ఎస్ నేత సందీప్ గౌడ్



నవతెలంగాణ- మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకుడు సందీప్ గౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాల్టీ 17వ వార్డు చెందిన ప్రమీళకు రూ.60 వేలు, స్వప్నకు రూ.52 వేల500 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, సందీప్ గౌడ్, మహేష్ యాదవ్, రవీందర్ గౌడ్, రమేష్, వరుణ్, పెంటయ్య పాల్గొన్నారు.

గుంతలుగా ఆర్అండ్‌బీ రోడ్డు.. ఇబ్బందుల్లో వాహనదారులు



నవతెలంగాణ-మేడ్చల్

ఇటీవల కురిసిన వర్షాలకు మేడ్చల్ చెక్ పోస్ట్ నుంచి మజీద్‌పూర్‌కు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు గుంతలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారి44 నుంచి రాజీవ్ రహదారిని కలుపుతూ బైపాస్‌గా ఈరోడ్డు ఉండడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలను కొనసాగిస్తాయి. వర్షాలకు కిష్టాపూర్, చెక్ పోస్ట్ పారిశ్రామిక వాడల వద్ద రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతల వలన వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ ధరణధర్ రెడ్డిని వివరణ కోరగా బుధవారం గుంతలను పూడుస్తామన్నారు.

మేనేజర్‌పై కార్పొరేటర్ అనుచిత వ్యాఖ్యలు

- నల్ల బ్యాడ్జీలతో జలమండలి ఇంజనీర్ల నిరసన
-బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి మేనేజర్‌పై ఓ కార్పొరేట్ అనుచిత వాఖ్యలకు వ్యతిరేకంగా జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు నిరసన తెలిపారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జలమండలి పరిధిలోని గౌలిగూడ సెక్షన్‌లో మేనేజర్‌గా విధులు నిర్వర్తించే సూర్య ప్రకాశ్‌పై పత్తర్‌ఘాట్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండించారు. జలమండలి ఇంజినీర్లు కొవిడ్, వరదల సమయాల్లోనూ ప్రజలకు నిర్విరామంగా సేవలందిస్తున్నారని తెలిపారు. అయినా కూడా ఇలా అసభ్య పదజాలంతో దూషించడం, దుర్భాషలాడటం సరికాదన్నారు. వెంటనే మేనేజర్ కు సదరు కార్పొరేటర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంతో పాటు ముున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా జలమండలి ఎండీ దానకిశోర్‌ని బుధవారం కలిసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విన్నవించను న్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్య క్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ హరిశంకర్, జాయింట్ సెక్రటరీ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



దశలవారీగా డివిజన్ల అభివృద్ధి

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి
- చిల్కానగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

దశలవారీగా డివిజన్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. మంగళవారం చిల్కానగర్ డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం కోసం రూ.11.7 లక్షలు, రూ.17 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థా పన చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.. వర్షాలకు చిల్కానగర్‌లోని కాలనీలు



నీటమునిగి గాయని చెప్పారు. సీతారామకాలనీ, కల్యాణపురి, రాఘవేంద్ర నగర్, సాయిరాంనగర్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బంది పడ్డారని అన్నారు. ప్రజల ఇబ్బందులను ప్రణాళిక బద్ధంగా వాటర్ పైపులైన్ నిర్మించి పరిష్కరి స్తామని పేర్కొన్నారు. ఈ సారి వర్షాలు వస్తే నీరు సాఫీగా కాలువలోకి వెళ్తుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ నాగేందర్, డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు టంకశాల అశోక్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరా జ్, పల్లె నర్సింగరావు, కోకొండ జగన్, ఏదుల కొండల్ రెడ్డి, బాణాల నారాయణరెడ్డి, రామానుజన్, పోచయ్య, అల్లిబిల్లి మహేందర్, ఎండీ షఫీ, బాలు, సుందర్, పాల్గొన్నారు.



సమస్యల పై పాదయాత్ర

నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పర్యటించారు. పాదయాత్ర మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఫేజ్-2 నుంచి ప్రారంభమైన వేంకటేశ్వర నగర్, హెచ్‌బీ కాలనీ ఫేజ్-1, తిరుమలానగర్, కృష్ణానగర్ కాలనీల ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. వీధి దీపాల ఏర్పాటు, డ్రయినేజీ, మ్యాన్ హెూల్స్ ఏర్పాటు, ఆసరా పెన్షన్స్, ఖాళీ ప్లాట్లలో నిల్వ ఉన్న చెత్తను తరలించాలని ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రయినేజీ వ్యవస్థ ఆధునీకరణ చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సంచార వాహనం ప్రారంభం

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి సహకారంతో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యం సంచార వాహనాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట కార్పొరేటర్స్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ డాక్టర్ నాగేశ్వరరావు, మదన్ మోహన్ రావు, మోహన్‌రెడ్డి, రాజేశ్వరరావు, స్వర్ణలత ,రాజా మహమ్మద్, ఐలయ్య, శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



ముంపు గ్రామాలకు నిత్యావసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-ఘట్కేసర్

ములుగు జిల్లాలోని వరద ముంపు గ్రామాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నామని ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు, ఘట్కేసర్ కౌన్సిలర్ మేకల పద్మారావు తెలిపారు. నిత్య అవసర సరుకులను తరలించే వాహనాన్ని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరదలతో నిరాశ్రయులైన వారికి సహకరించే విధంగా ఆర్గనైజేషన్ కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు పిట్టల శ్రీశైలం, సామాజిక కార్యకర్త, చందుపట్ల జీవన్‌రెడ్డి, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, కంది ప్రేమ్ కుమార్, బురుగుల చంద్రశేఖర్, అమేయ కృషి వికాస కేంద్రం ప్రతినిధి జిట్ట బాల్‌రెడ్డి, సభ్యులు వరికుప్పల లింగస్వామి, మేకల సురేష్, మధు, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఎన్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలి



- కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి కోరారు. మంగళవారం చెంగిచెర్ల డిపో మేనేజర్ కవితను కలిసి కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే 18ఎన్ ఆర్టీసీ బస్సును పునఃప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఐఎన్ కాలనీ నుంచి సికింద్రాబాద్‌కు విద్యార్థులు, దినసరి కూలీలు, ఉద్యోగులు, ఇతర పనుల కోసం నగరానికి నిత్యం అనేక మంది వచ్చి పోతుంటారని తెలిపారు. వారి సౌకర్యం ఆర్టీసీ బస్సును నడిపించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ త్వరలోనే ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో అనంత రామ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నేత హరికిషన్ సింగ్ సుర్జిత్ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకులు మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సుర్జిత్ 15వ వర్ధంతి సభను ఎస్.వి భాస్కర్‌రావు భవన్, కమలానగర్ పార్టీ ఆఫీసులో గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర పోరాటంలో అతి పిన్న వయసులోనే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. పంజాబ్ రైతులకు మద్దతుగా అనేక పోరాటాల నిర్వహించారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి నవరత్నాలుగా పేరుగాంచిన 9 మంది పొలిట్ బ్యూరో సభ్యులలో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. 1980 దశకంలో దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించి దేశానికి నూతన మార్గాన్ని చూపించారని చెప్పారు. బాల్యంలోనే బ్రిటిష్ జెండాను దింపి జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర పిపాసను చూపించారని చెప్పారు. దేశ సార్వభౌమత్వాన్ని, ఫెడరల్ రాజ్యాంగాన్ని నిలబెట్టడం కోసం అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. అనంతరం సబికులందరూ హరికిషన్ సింగ్ సుర్జిత్ చిత్రపటానికి పూలను వేసి జోహార్లు ప్రకటించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, ఉన్నికృష్ణన్, వెంకన్న, రాజశేఖర్, లింగస్వామి, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినికి బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ నవోదయ నగర్‌కు చెందిన దేవిక ఫలక్‌నూమ గురుకుల హాస్టల్‌లో 8వ తరగతి చదువుతుంది. ఆమె ఇటీవల నిమోనీయా వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఈసీఐఎల్‌లోని జినియా ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి, ఫలక్‌నూమ గురుకుల హాస్టల్ ప్రిన్సిపాల్ జయంతి, వైస్ ప్రిన్సిపాల్ సుమతీ, ఉపాధ్యాయురాలు శ్రీలత, మీర్ పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పరివీన్, నాయకురాలు భాగ్యమ్మ, లావణ్యరమేశ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల కురిసిన వర్షాలకు చిన్న చర్లపల్లి రామాలయం వద్ద డ్రయినేజీ డ్యామేజ్ అయ్యింది. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమస్యను పరిశీలించి అధికారులకు సమాచారం ఇచ్చింది. అధికారులు డ్రయినేజీకి మరమ్మత్తులు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించారు. ఆమె వెంట జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ, కాప్రా

ఆర్టీసీ కార్మికుల సంబురాలు

- ఉప్పల్ డిపో వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డీఎం

నవతెలంగాణ-బోడుప్పల్

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ 43,373 మంది ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లభించే విధంగా సీఎం కేసీఆర్ నిర్ణయం పట్ల మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు, డిపో శ్రీనివాస్‌లతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ది గొప్ప మనస్సు, ఆర్టీసీ ఉద్యోగులకు పెద్ద కానుక అందించారని, టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో అందరి కోరిక నెరవేరిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 43వేల మంది కుటుంబాల్లో ఆయన వెలుగులు నింపారన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేషనను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్లో పడేస్తుంటే సీఎం కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే నిదర్శనమన్నారు. డిపో శ్రీనివాసులు మాట్లాడుతూ.."తెలంగాణ వస్తే మాకు, మా బిడ్డలకు భవిష్యత్తు ఉంటుందన్న ఆశతో ఉద్యమ బాట పట్టినం. రాష్ట్రం వచ్చేదాక బస్సు పయ్యా నైచలేగా.. అంటూ బస్సులన్నీ బంద్ పెట్టి కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి నం. తెలంగాణ బిడ్డల కష్టాలు తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వెంటనే ఆయనపై నమ్మకంతో ఉద్యోగాలు చేస్తూ వచ్చినం. మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. కేసీఆర్‌కు రుణపడి ఉంటాం" అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బచ్చరాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కొాడె పోచయ్య,ఎంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జోగి రెడ్డి, పాండు యువ నాయకులు ప్రభు, వెల్ఫర్ బోర్డ్ నెంబర్ ఎమ్మెస్ నారాయణ, ఆర్ సుశీల్ కుమార్ ,ఎంఎఫ్ శ్రీనివాస్, రాములు, రేణుక, కండక్టర్లు డ్రైవర్లు, మెకానిక్‌లు ఉన్నారు.



బోడుప్పల్‌లో..



మేడ్చల్‌లో..

మేడ్చల్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మేడ్చల్ :

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు, ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుధాకర్, డ్రైవర్లు, కండక్టర్స్ తదితరులున్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి'



నవతెలంగాణ- మేడ్చల్

విద్యార్థులు మంచిగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ జెడ్పీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ బాబూ యాదవ్ సూచించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం తన సొంత డబ్బుతో చేయించిన బస్ పాస్‌లను మంగళవారం మేడ్చల్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామరావు, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. పలు గ్రామాల నుంచి పూడూరు పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఈ బస్సుపాస్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ మానేపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు హన్మంత్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు శంకర్, నగేష్, బాబు, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

25వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా : కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

25వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మంత్రి మల్లారెడ్డి సహకారంతో జవహర్ నగర్‌ను మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ జామల్పూర్ నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం కార్పొరేషన్ లోని 25వ డివిజన్‌లోని పాతబస్తీలో రూ.5 లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాతనే జవహర్ నగర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే రూ.120కోట్లతో సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులు చివరి దశకు చేరాయన్నారు. మల్లారెడ్డి, కేటీఆర్‌ల సహకారంతో మరిన్ని నిధులు కేటాయించి కార్పొరేషన్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు నర్సింహ, అశోక్ గౌడ్, నాగరాజు, శ్రీను, నర్సింగ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రాగిజావ ఆరోగ్యానికి ఎంతో మేలు : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య అన్నారు. కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావ, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మన ఊరు..మన బడి కార్యక్రమంతో శిథిలావస్థకు చేరిన బడులు సైతం కార్పొరేట్ హంగులు సంతరించుకున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. గురుకులాల ఏర్పాటుతో విద్యా వ్యవస్థలోనే సమూల మార్పులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాంచందర్, ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య, నర్సింహ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర కిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అర్హులైన క్రిస్టియన్ యువతీ, యువకులు స్వయం ఉపాధి పథకం కింద రాయితీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మహ్మద్ ఖాసీం తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో జులై 31వ తేదీ నుంచి ఆగస్టు 14వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలిపారు. అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ క్రిస్టియన్ యువతీ, యువకులు https://tsobmms. cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. యూనిట్‌కు రూ.లక్ష, సబ్సిడీ 100శాతం ఉంటుందని తెలిపారు. వయస్సు 21 ఏండ్ల నుంచి 55 ఏండ్ల మధ్య ఉండాలని తెలిపారు. స్థానిక తహశీల్దార్‌తో జారీ చేయబడిన బీసీ-సీ ధృవపత్రం లేదా చర్చి ద్వారా జారీ చేయబడిన బాప్టిసం సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సంవత్సర ఆదాయం గ్రామాలో రూ.లక్షా 50వేల లోపు, పట్టణాల్లో రూ.2 లక్షలలోపు ఉండాలని తెలిపా రు. ఆహార భద్రత కార్డు గల వారు అర్హులుగా పేర్కొన్నారు. రేషన్ కార్డులో ఉన్న చిరునామాను ప్రామాణికంగా తీసుకుంటా మనీ, కుటుంబంలో ఒక్కరు మాత్రమే అర్హులు అని తెలిపారు. మహిళలకు 33శాతం, వికలాంగులకు 5శాతం పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మేడ్చల్-మల్కాజిరి జిల్లా కార్యాలయం లో లేదా 040-23391067నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. ప్రారంభానికి ఏర్పాట్లు చేయండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూతన భవనానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లపై పరిశీలన కోసం ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేశారు. ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి తగు ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన నాగారం మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన విజయేందర్‌రెడ్డిని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పులబొకే ను అందజేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ.. రాంపల్లిలో డీఆర్సీ సెంటర్ ల్యాండ్, మైనార్టీ ల్యాండ్ విషయాన్ని అడినల్ కలెక్టరేట్‌తో చర్చించారు. అందుకు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫార్వర్డ్ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్ ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనుగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు అన్నంరాజు, సురేష్ పాల్గొన్నారు .

'ఫర్నిచర్‌కు రూ.7 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు'



నవతెలంగాణ - మీర్ పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్ కోసం రూ.7కోట్లా 75 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సకల హంగులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో ఎంపిక కానీ పాఠశాలల్లో మరమ్మతులకు ఇప్పటికే రూ.9 కోట్లా 13 లక్షల పైచిలుకు నిధులతో పనులు జరుగుతున్నాయని అన్నారు. చిన్న చిన్న మరమ్మతులు, ఫర్నిచర్ తో సహా మన ఊరు-మన బడిలో భాగంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజల భాగస్వామ్యం, సహాయం అవసరం'



నవతెలంగాణ- సంతోష్ నగర్

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం, సహాయ సహకారాలు అవసరం అని సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.శివ చంద్ర అన్నారు. ఈ మేరకు మంగళవారం సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు యాకుత్‌పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్‌లోని నాయకులు, పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచి మనసు లేకపోవడమే వైకల్యం

- సీనియర్ జడ్జి రాధికా జైశ్వాల్



నవతెలంగాణ - ధూల్ పేట్

మంచి మనసు లేకపోవడమే వైకల్యం అని నాంపల్లి మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు సీనియర్ జడ్జి రాధికా జైశ్వాల్ అన్నారు. చాదర్ ఘాట్‌లోని ఐఐసీడీ అంధ, బధిరుల పాఠశాలను ఆమె మంగళవారం సందర్శించారు. తర్వాత వారిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైకల్యం మనసుకే కానీ శరీరానికి కాదన్నారు. మూగ, చెవిటి, అంధ పిల్లల కోసం పాఠశాలను నిర్వహిస్తున్న ఐఐసీడీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఐసీడీ సెక్రటరీ నవీదుర్రహ్మాన్, ఫారూఖ్ హుసేన్, టీచర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్‌పురా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంతోష్ నగర్, లలితా బాగ్, ఈదీ బజార్, గౌలిపురా, తలాపకట్ట, కుర్మగూడ డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రైనేజీ, మంచినీటి సరఫరా, రోడ్డు రవాణా, స్థానిక సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అన్నారు. వర్షాకాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లు స్వయం కృషితో ఎదగాలి

- డీజీపీ అంజనీ కుమార్ ఐపీఎస్
- మీర్ పేట్‌లో 'వికల్ప్' కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - మీర్ పేట్

ట్రాన్స్ జెండర్లు స్వయం కృషితో ఎదగాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంజన్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ట్రాన్స్ జెండర్ల సమస్యల పరిష్కారం, ఉపాధి కల్పన కోసం రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో మంగళవారం 'ప్రజ్వల' సంస్థ సహకారంతో ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్ 'వికల్ప్'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేర రహిత సమాజ నిర్మాణంలో కీలకమైన కార్యక్రమాలలో భాగంగా ఇలాంటి గొప్ప కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రజ్వల సంస్థ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. 'వికల్ప్' కేంద్రం ద్వారా ట్రాన్స్ జెండర్లకు తగిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

రాచకొండ కమిషనర్ డీఎస్.చౌహాన్ ఐపీఎస్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు కూడా మన సమాజంలో భాగమని..అందరూ వారికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. 'వికల్ప్' కేంద్రం ద్వారా ట్రాన్స్ జెండర్ల సమస్యలకు అవసరమైన కౌన్సెలింగ్ అందిస్తామని తెలిపారు. అంతేకాదు వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు తగిన విధంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. 'వికల్ప్' ఏర్పాటు ద్వారా సమాజంలో నేర శాతం కూడా తగ్గుతుందన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత సునీత కృష్ణన్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీకి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించే విశిష్టమైన, వినూత్నమైన 'వికల్ప్' కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి రాచకొండ పోలీస్ కమిషనరేట్‌తో భాగం కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్లు సమాజంలో భాగమని.. ధైర్యంగా తలెత్తుకుని నిలబడాలని సూచించారు. 'వికల్ప్' కేంద్ర ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించిన డీజీపీ, కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ వి. సత్యనారాయణ ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ ఐపీఎస్, రాచకొండ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్-2

డిపోలో ఉచితంగా బస్‌పాస్



నవతెలంగాణ-హయత్ నగర్

సాయి సంజీవని హాస్పిటల్ సౌజన్యంతో వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు హయత్ నగర్-2 డిపో ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు తెలిపారు. సాయి సంజీవని యాజమాన్యం తరపున డాక్టర్ అంజయ్య సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుపతి రెడ్డి, అనిల్, హైమ, అసిస్టెంట్ మేనేజర్ రమాదేవి పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా నూతన న్యాయమూర్తికి స్వాగతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా కోర్టుల ప్రధాన న్యాయమూర్తి సీఎస్కే భూపతి పదవీ విరమణ, ఆత్మీయ వీడుకోలు, నూతన ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డికి ఘన స్వాగతం కార్యక్రమాన్ని ఒకే వేదికపై స్థానిక న్యాయవాదుల సంఘం అట్టహాసంగా మంగళవారం నిర్వహించింది. సంఘం అధ్యక్షుడు డి.కొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో భూపతి దంపతులను న్యాయవాదులు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా భూపతి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో న్యాయమూర్తిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పని కోర్టులలో న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేశానన్నారు. మిగిలిన పనులను నూతనంగా వచ్చిన న్యాయమూర్తి పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన అందించిన న్యాయసేవలను పలువురు న్యాయవాదులు కొనియాడారు. అనంతరం నూతన న్యాయమూర్తి శశిధర్ రెడ్డికి అధ్యక్షుడు రవీందర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కోర్టులో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సైబరాబాద్ ఎంఎస్‌జి పట్టాభి రామారావు, సంఘం పూర్వ అధ్యక్షులు శ్రీనాథ్ గంగాపురం, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, సంఘం ఉపాధ్యక్షుడు వినోద్, సంయుక్త కార్యదర్శి రాంచందర్, మహిళా ప్రతినిధి జ్యోతి, పలువురు బార్ కౌన్సిల్ సభ్యులు పీజీ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలంకలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్



నవతెలంగాణ- నాగోల్

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో మంగళవారం శ్రీలంక దేశంలో సీతమ్మ వాటిక(అశోక వానప్రగానం)లో 150 మంది ఐవీఎఫ్ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీలంకలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి కోడిపాక నారాయణ, ఉప్పల స్వప్న, మహిళా విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు మేఘమాల ప్రభాకర్, మణిమాల, భువనేశ్వరి, శాంతి, శైలజ, జ్యోతి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ జాయింట్ సెక్రటరీ నాగమణి, గజ్వేల్ మున్సిపల్ కౌన్సలర్ నంగునూర్ సత్యనారాయణ, కోటగిరి దైవదినం, ఓరగంటి పరమేశ్వర్, రాము, నాగరాజు, తోట భిక్షపతి, శివశంకర్, రమేష్, బిజ్జాల శ్రీనివాస్, టి.వీరన్న, ఏ.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం



నవతెలంగాణ - నాగోల్

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..మూసీనది ఒడ్డున సుమారు 30 ఏండ్ల వయసుగల మహిళా మృతదేహాన్ని ఆ ప్రాంతంలో పని చేస్తున్న నవీన్ కుమార్ గుర్తించాడు. వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేశాడు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. మృతురాలు కుడి చేతిపై టాటు, పూల రంగు చీరలో ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ సమావేశం



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో మంగళవారం వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (ఎసిబిపి) సమావేశం నిర్వహించినట్లు జీఎస్ఐ ప్రజా సంబంధాల అధికారి గంజి మల్లేష్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ (సిబిసి) ద్వారా వార్షిక కెపాసిటీ బిల్డింగ్ ప్లాన్ (ఎసిబిపి) రూపకల్పన కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌చే గుర్తింపు పొందిన 10 శిక్షణా సంస్థలలో జీఎస్ఐ శిక్షణా సంస్థ ఒకటి అని తెలిపారు. ఈ సమావేశంలో జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్, జీఎస్ఐ సి.హెచ్. వెంకటేశ్వరరావు, అదనపు డైరెక్టర్ జనరల్, డాక్టర్ మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఆదిల్ జైనుల్బాయ్, చైర్మన్, సీబీసీ, జీఎస్ఐ సీనియర్ అధికారులు, సీబీసీ సభ్యులు పాల్గొన్నారు.

మలక్‌పేట్ నూతన సీఐగా శ్రీనివాస్



నవతెలంగాణ- సంతోష్ నగర్

మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా మంగళవారం జి.శ్రీనివాస్ నియమితులయ్యారు. నగర స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) నుండి జి.శ్రీనివాస్ బదిలీపై మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చారు. మలక్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కె.శ్రీనివాస్‌ను సర్వీ సరెండర్ టూ ఐజీపీ ఎంజడ్ -2కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరి రక్షణే పోలీసుల కర్తవ్యం అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ..వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా దర్శకుడు బాబీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - చైతన్యపురి

రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ చైర్మన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం దర్శకుడు బాబీ జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ భావోద్వేగాలను కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి ప్రేక్షకులను మెప్పించే విధంగా దర్శకుడు బాబీ మంచి సినిమాలను తీశారని కొనియాడారు. ప్రశాంత్, ప్రకాష్, చైతన్య, నితిన్, మోహంతు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి : పెండెం కృష్ణ కుమార్



నవతెలంగాణ-చైతన్యపురి

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, రచయిత, ప్రముఖ కళాకారులు, సోషల్ వర్కర్ డాక్టర్ పెండెం కృష్ణకుమార్ కోరారు. మీర్ పేట నందు ఎమ్మెస్ రెడ్డి నేత్ర వైద్యశాల సిబ్బందికి 25 కేజీల లగేజ్ మోయగల క్లాస్ సంచులను మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో చేతి సంచులను తీసుకొని బజారుకెళ్లాలని సూచించారు. భవిష్యత్‌ను పొల్యూషన్ లేకుండా కాపాడాలంటే ప్లాస్టిక్ వాడకాన్ని మరవాలన్నారు. నీటిని పొదుపుగా వాడి భావితరాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్, మల్లికార్జున్, శ్యామ్ రావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

'నిబంధనలకు విరుద్ధంగా డ్రైన్ పనులు'

నవతెలంగాణ -నాగోల్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ కింద చేపట్టిన నూతన డ్రైన్ నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని, దీంతో ప్రజాధనం వృధా అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని గడ్డి అన్నారం, నాగోలు డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ముంపు ప్రాంతాలను, ఆయా డివిజన్‌లో ఎస్ఎన్‌డీపీ కింద చేపట్టిన డ్రైన్ నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైన్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. ఆరు మాసాలలోనే పూర్తి చేస్తామని ఆర్భాటంగా పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సంవత్సరం గడిచిపోతున్నా నేటికి అవి అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ రవీందర్ గౌడ్, నాగోల్, గడ్డి అన్నారం, కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయకుల సురేందర్ యాదవ్, డప్పు రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహనా ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ వారు సోమవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్స్ మాదాపూర్ నుంచి ఐకియా వరకు జరిగింది. హాస్పిటల్ పిడియాట్రిక్ డిపార్టుమెంట్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి పెరిగే మాట్లాడుతూ ప్రసవం తర్వాత తల్లుల్లో పోస్ట్ పార్టమ్ డిప్రెషన్ సమస్య వచ్చే రిస్క్ ఉందన్నారు. దాదాపు 15 శాతం మంది తల్లులు ఈ రిస్క్ బారిన పడతారని తెలిపారు. ఎవరైతే బ్రెస్ట్ ఫీడింగ్ చేస్తారో వారిలో బ్రెస్ట్ ఫీడింగ్ చేయనివారితో పోల్చితే ఈ రిస్క్ తక్కువ అన్నారు. బ్రెస్ట్ మిల్క్ నుంచి పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. బ్రెస్ట్ మిల్క్ శిశువుకు సులభంగా జీర్ణమవుతుంది కూడా అనీ, అయితే బ్రెస్ట్ ఫీడింగ్ రేట్ తక్కువగా ఉందన్నది మాత్రం వాస్తవం అన్నారు. కొంతమంది ఆరోగ్య సమస్యల వల్ల బ్రెస్ట్ ఫీడింగ్ చేయలేకపోతుంటే.. మరికొంతమంది బ్రెస్ట్ ఫీడింగ్ పట్ల ఆసక్తి చూపించడం లేదన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శిశువుకు కనీసం ఆరు నెలల వరకు బ్రెస్ట్ ఫీడింగ్ తప్పనిసరి అని, ఏడాదిపాటు బ్రెస్ట్ ఫీడింగ్‌ను కంటిన్యూ చేయగలిగితే మరీ మంచిదన్నారు. పాపాయికి మొదటి ఆరు నెలల్లో అవసరమయ్యే పోషకాలన్నీ సరైన మోతాదులో బ్రెస్ట్ మిల్క్ నుంచి సంపూర్ణం గా అందుతాయని చెప్పారు. నిజానికి, పాపాయి న్యూట్రిషనల్ రిక్వయిర్మెంట్స్‌కు అనుగుణంగా బ్రెస్ట్ మిల్క్‌లోని న్యూట్రిషనల్ ఎలిమెంట్స్ కూడా మారుతాయని తెలిపారు. బ్రెస్ట్ మిల్క్‌లో యాంటీ బాడీస్ పుష్కలంగా లభిస్తాయనీ చెప్పారు. సాధ్యమైనంత వరకూ తల్లి స్ట్రిక్ట్ హైజీన్‌ను పాటించాలన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ అందిన శిశువుల్లో మిడిల్ ఇయర్ ఇన్ఫెక్షన్స్ రిస్క్, రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ రిస్క్, జలుబు, గట్ ఇన్ఫెక్షన్స్, ఇంటస్టినల్ ఇష్యూ డేమేజ్, అలర్జీలు, డయాబెటిస్, చైల్డ్ హుడ్ ల్యుకేమియా వంటి రిస్క్‌లు, పిల్లల్లో ఊబకాయం రిస్క్ తగ్గుతుందన్నారు. గట్ బాక్టీరియా ఉంటుందని, ఇది ఫ్యాట్ స్టోరేజ్‌పై ప్రభావం చూపిస్తుందన్నారు. తల్లిపాలు తాగే శిశువుల్లో బ్రెయిన్ డెవెలప్మెంట్ కూడా ఆరోగ్యకరంగా ఉంటుందని చెప్పారు. బ్రెస్ట్ ఫీడింగ్ అందిన పిల్లల్లో ఇంటెలిజెంట్ స్కోర్స్, ప్రవర్తనాపరంగా, లెర్నింగ్ పరంగా రిస్కులు తక్కువ అన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ తల్లి బరువు తగ్గేందుకు సపోర్ట్ చేస్తుందన్నారు. పాలిచ్చే తల్లుల్లో క్యాన్సర్ రిస్క్‌తో పాటు ఇతర వ్యాధుల బారిన పడే రిస్క్ తగ్గుతుందన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ కూడా తగ్గుతుందనీ, హార్ట్ డిసీజ్‌తో పాటు ఇతర హెల్త్ ప్రాబ్లెమ్స్‌కు గురయ్యే సమస్య కూడా తగ్గుతుందన్నారు. తల్లికి అలాగే శిశువుకు మధ్య బాండింగ్ పెరుగుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడియాట్రిక్ డిపార్టుమెంట్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, అతని సహచరులు డాక్టర్ వంశీ, డాక్టర్ నవిత, డాక్టర్ సంజయ్, సెంటర్ హెడ్ అనిల్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ సంగీత పాల్గొన్నారు.

300 మందికి అల్పాహారం అందజేత



నవతెలంగాణ - చైతన్యపురి

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సత్యం ఆధ్వర్యంలో లియో కాచం తన్మయి జన్మదిన సందర్భంగా మీల్స్ ఆన్ బ్రేక్ ఫాస్ట్ బ్రేక్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సత్యం ఆధ్వర్యంలో ప్రతినిత్యం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పేదలకు అండగా ఉంటున్నట్లు తెలిపారు. 300 మందికి అల్పాహార వితరణ, నిరుపేద విద్యార్థిని కుమారి వైష్ణవి ఠాకూర్ ఇంజనీరింగ్ చదువుల కోసం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ మందడి భరత్ రెడ్డి, లయన్ శర్మ, లయన్ రమేష్, లయన్ ఏక సాయి, లయన్ సాగర్, లయన్ లోకేష్, లయన్ శ్రీధర్, లయన్ వినయ్ బాబు, లయన్స్ క్లబ్ చైతన్యపురి సభ్యులు శివ, లియో సంతోష్, లియో శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేత



నవతెలంగాణ -సంతోష్ నగర్

మలక్ పేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పి.రవీంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మలక్‌పేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ప్రవీణ్ కుమార్‌ను ట్రాఫిక్ అడ్మిన్‌గా బదిలీ చేశారు. ఈ మేరకు నూతన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రవీణ్ కుమార్, సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి, అభినందించారు.


బాలుడిని పరామర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధి బృందావనం మెడోస్ కాలనీలోని సులివెరు జివి తేజ అనే బాలుడు..ఆ కాలనీలో తీసిన సెప్టిక్ ట్యాంక్ గుంతలో పడిపోయాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాలనీవాసుల ద్వారా ఈ విషయాన్ని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలుసుకున్నారు. ఈ మేరకు ప్రగ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ బాలుని మంగళవారం పరామర్శించారు. తర్వాత అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివశంకర్, జగన్మోహన్ చారి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి పారిశుద్ధ కార్మికులు కృషి చేయాలి



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి పారిశుధ్య కార్మికులు కృషి చేయాలని డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కార్పొరేటర్..పారిశుభ్రతపై జీహెచ్ఎంసీ ఏహెచ్ఎంఒ నీలిమతో కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పారిశుభ్రత సరిగా ఉండడం లేదని, చెత్త కుప్పలు, మట్టి కుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోయి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు ఎస్ఎఫ్ఏలు డివిజన్‌లో తిరుగుతూ చెత, మట్టి కుప్పలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామచందర్, ఎస్ఎఫ్ఏ పురుషోత్తం, బాలకృష్ణ, మై రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే విద్యార్థుల భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మెట్రో రైలు కనెక్టివిటీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

జనాభా పెరుగుదలకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రో రైల్ కనెక్టివిటీ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని యాకత్‌పురా నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పార్టీ శ్రేణుల పారిశుధ్య మంగళవారం కార్మికులకు మిఠాయిలు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో మూడు ఐదు సంవత్సరాల మధ్య రూ.69 వేల కోట్ల నిధులతో కొత్త మెట్రో కారిడార్లను ఓఆర్ఆర్‌తో పాటు తుంకుంట నుండి జీపీఎస్ కండ్లకోయ ప్యాట్ని ఇస్నాపూర్ నుండి మియాపూర్ మియాపూర్ నుండి లకిడికాపూల్ ఎల్బీనగర్ నుండి పెద్ద అంబర్పేట్ ఉప్పల్ నుండి బీబీనగర్ తార్నాక నుండి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ కందుకూరు నుండి విమానాశ్రయం ఫార్మసిటీ శంషాబాద్ ఎయిర్పోర్ట్ మెట్రో మీదగా శంషాబాద్‌కు 400 కిలోమీటర్లు విస్తరించి పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రయినేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ- సంతోష్ నగర్

బాక్స్ డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్‌లోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో చేపట్టిన ఎస్ఎన్ డీపీ నాలా బాక్స్ డ్రైనేజీ పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పాల్గొన్నారు.

అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్ సంతోషం



నవతెలంగాణ-ధూల్‌పేట్

అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్ గా ఎస్ సంతోషం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన చిట్టి బుర్ర బదిలీపై మెయిన్ పీసీఆర్‌కు వెళ్లగా, మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విధులు నిర్వహిస్తున్న ఎస్ సంతోషంను నూతన ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు.

పలు ప్రాంతాల పోస్టల్ పిన్‌కోడ్‌లో మార్పు

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడ జీఎస్‌ఐ లో గల పోస్ట్ కార్యాలయం పరిధిలోని కొన్ని ప్రాంతాలకు పోస్టల్ పిన్‌కోడ్‌లో మార్పు జరిపినట్టు బండ్లగూడ జి.ఎస్.ఐ. పోస్ట్ ఆఫీస్ ఎస్.పి.ఎం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ నుంచి ఎంఇ రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు, తటి అన్నారం గ్రామం నుంచి నాగోల్ బ్రిడ్జి వరకు ఈ సరిహద్దుల మధ్య ఉన్న అన్ని ప్రాంతాలు బండ్లగూడ లో గల జి.ఎస్.ఐ లో ని పోస్ట్ ఆఫీస్ అధికార పరిధిలోకి వస్తాయన్నారు. తక్షణమే 500068 నెంబర్ పిన్‌కోడ్‌ను ఉపయోగించాలని వారు ప్రజలను కోరారు.

విద్యార్థుల, రహదారి భద్రతే ట్రాఫిక్ పోలీసుల లక్ష్యం

- పాఠశాలల ప్రారంభం, ముగింపు సమయాల్లో జాగ్రత్త
- స్కూల్స్ వద్ద ట్రాఫిక్ వాలంటీర్లు, సెక్యూర్టీ గార్డులను తప్పనిసరిగా నియమించాలి
- ట్రాఫిక్ అదనపు సీపీ జీ.సుధీర్‌బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్కూల్ విద్యార్థుల, రహదారి భద్రత హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రధాన లక్ష్యమని ట్రాఫిక్ అదనపు సీపీ జీ.సుధీర్‌బాబు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని పలు పాఠశాలల యజమాన్యాలు, ప్రతినిధులతో స్కూల్ జోన్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఉండే సిబ్బంది స్కూల్ జోన్లలో ట్రాఫిక్ క్రమబద్దీకరించడంతో, విద్యార్థులు సురక్షిత ప్రయాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అక్కడ పరిస్థితులను కల్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల, విద్యా సంస్థల యజమాన్యాలు ఎప్పకటిప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని, కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం, ముగింపు సమయాలలో ట్రాఫిక్ రద్దీ, పిల్లల వ్యక్తిగత భద్రత, వాహనాల ఫిట్‌నెస్, సమయపాలన తదితర అంశాలకు సంబంధించిన ఈ సమావేశంలో ట్రాఫిక్ అధికారులు మాట్లాడారు. స్కూల్ జోన్లలో ప్రస్తుతం ఎదరవుతున్న సమస్యలు వాటిని ఎలా పరిష్కరించాలనే విషయాలను ఆయన వివరించారు. స్కూల్స్ వద్ద ట్రాఫిక్ వాలంటీర్లు, సెక్యూర్టీ గార్డులను తప్పని సరిగా నియమించడం ద్వారా సమస్యలు లేకుండా చూసుకోవచ్చని, ఇందుకు ప్రతీ పాఠశాల యజమాన్యం సహకరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతోనూ ట్రాఫిక్ సమస్య గూర్చి చర్చిస్తూ, పాఠశాలలకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రుల వాహనాలకు కూడా తగిన పార్కింగ్‌ను చూపించాలన్నారు. కొన్ని ప్రత్యేక జోన్లలో ఉన్న పాఠశాలలు తమ స్కూల్ సమయాలలో మార్పులు చేసుకునే అవకాశముంటే తగిన ప్రతిపాదనలు తమకు వచ్చే సమావేశం వరకు అందించాలని కోరారు. పాఠశాల స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పటిష్టంగా ఉండేవిధంగా నిరంతరం మెయింటెన్ చేసుకోవాలని, అటెండర్ ఉండే విధంగా చూసుకోవాలని యజమాన్యానికి సూచించారు. వాలంటీర్లకు కావాల్సిన శిక్షణ, అవసరమైన సామాగ్రిని ట్రాఫిక్ పోలీసుల తరపున అందుతుందన్నారు. డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ స్కూళ్లలో ట్రాఫిక్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు సూచనలు కూడా తీసుకోవాలని యజమాన్యాలకు సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు అశోక్‌కుమార్, శ్రీనివాస్ తదితర ఏసీపీలు పాల్గొన్నారు.

ఆఫ్‌లైన్ దరఖాస్తులను సర్వే చేయడం లేదు

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

డబుల్ బెడ్ రూం ఇండ్ల సర్వేలో ఆఫ్ లైన్ దరఖాస్తులను సర్వే చేయడం లేదనీ, ఆఫ్ లైన్ దరఖాస్తుదారులంతా చాలా అన్యాయానికి గురవుతున్నారనీ, ఈ దరఖాస్తులను కూడా పరిశీలించాలని మంత్రి కేటీఆర్‌కు సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే పరిశీలిస్తూ ఆఫ్ లైన్ దరఖాస్తులను పూర్తిగా విస్మరించారని తెలిపారు. దీంతో కలెక్టర్ ఆఫీసులో నేరుగా దరఖాస్తు చేసుకున్న ఆఫ్ లైన్ దరఖాస్తుదారులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. సర్వేలో ఈ దరఖాస్తుదారులను పరిశీలన చేయకపోవడంతో వీరంతా తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోనే కలెక్టర్ ఆఫీసుకు నేరుగా దరఖాస్తు చేసుకున్నవారు 2,84,000 మంది ఉన్నారని, వీరంతా ఇండ్ల సర్వేలో భాగస్వాములు కాకుండా దూరంగా ఉంచినట్టు చెప్పారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటుండగా సీఎం కేసీఆర్ దరఖాస్తులు చేసుకోవాలని పిలుపునివ్వడంతో పేదలు పెద్ద సంఖ్యలో నాడు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఆన్ లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని ఏ రోజూ ప్రభుత్వం చెప్పలేదని, ఇప్పుడు ఆన్‌లైన్ దరఖాస్తులను మాత్రమే సర్వే చేయడం పేదలకు తీవ్రమైన అన్యాయం చేయడమే అన్నారు. ఈ విషయాలను పరిశీలించి ఆఫ్‌లైన్‌లో నేరుగా రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులన్నిటినీ తక్షణమే పరిశీలన చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు.



దళితులకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ గౌరీ శంకర్
- రవీంద్రభారతిలో అన్నాబావు సాఠె జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

అట్టడుగు వర్గాలకు అండగా నిలవడమే కాకుండా ఆ వర్గాల సాహిత్యాన్ని వెలికి తీసి భావి తరాలకు అందించాలన్న తపన ఉన్న దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీ శంకర్ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల సాహిత్యానికి సమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇప్పటివరకు వెలుగు చూడని అట్టడుగునున్న సాహిత్యాన్ని పదిలపరచాలన్న కేసీఆర్ ఆదేశం మేరకు అట్టడుగు వర్గాల సాహిత్యాన్ని రికార్డు చేసే పని మొదలు పెట్టామని తెలిపారు. అట్టడుగు స్థాయిలో ఉన్న దళితులకు కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అందులో భాగంగా అత్యంత వెనుకబడ్డ దళిత కులాల సాహిత్య చరిత్రలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మరాఠా సాహిత్య సామ్రాట్, దళిత విప్లవకారుడు అన్నాబావు సాఠె 103వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సొంత గ్రామం మహారాష్ట్రలోని వాటేగావ్ కు సీఎం కేసీఆర్ వెళ్లి ఉత్సవాలు జరపడం కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం అని కొనియాడారు

మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతీలో అన్నాబావు సాఠె జయంతి ఉత్సవాలు మంగళవారం జరిగాయి. ఈ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషిని కొనియాడుతూ.. మూడు ప్రధాన ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు పెట్టారు. వచ్చే జయంతి నాటికి అన్నబావ్ సాఠె విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని, మంగ్ కులస్థులకు పోడుభూముల పట్టాలు ఇవ్వాలని, కులాధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ ద్వారా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ అంబేద్కర్ వాది జేబీ రాజు, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, మహేశ్వర రాజ్, శ్రీనివాస్ పరికిపండ్ల, స్వామి ముద్దం, దయానంద్, మాంగ్ సమాజ్ సెక్రటరీ కాంబ్లే శంకర్, పరశురామ్ మాంగ్, సుధాకర్ మాంగ్, కుశల్ రావు, గోవింద్, మాంగ్ కుల సభ్యులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు జీహెచ్ఎంసీలో విలీనమయ్యే ప్రక్రియ పూర్తి

కంటోన్మెంట్ మంచి వికాస్ వెల్లడి

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ప్రాంతం జీహెచ్ఎంసీలో విలీనం అయ్యే ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసిందని, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపి అమలు చేయాలని కంటోన్మెంట్ వికాస్ మంచి డిమాండ్ చేసింది. మంగళవారం రాయ ల్ ప్యాలెస్‌లో అధ్యక్షులు గడ్డం ఏబుల్, ప్రధాన కార్యదర్శి సంకీ రవీందర్ అధ్యక్షతన వికాస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కంటో న్మెంట్ బోర్డును ప్రత్యేక జీహెచ్ఎంసీ సర్కిల్‌గా రూపొందించాలని, కంటోన్మెంట్ వికాస్ మెంట్ సభ్యులు డిమాండ్ చేశారు. విలీనం సమయంలో స్థానిక



ప్రజల సమస్యలను ఏ విధంగా పరిష్క రిస్తారు తమకు ప్రత్యేక హామీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. ప్రణాళిక బద్ధంగా వాటిని పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని, 18 డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరించాలని, దానికి కంటో న్మెంట్ సర్కిల్‌గా నామకరణం చేయా లన్నారు. తాగునీటి వసతులు కల్పించాలని, కార్పొ రేట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అమలు చేయాలని, పేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందాలని సూచించారు. వార్డులో మహిళా కార్యక్రమాలు చేసుకునేందుకు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఐటి క్యారీడార్ ఏర్పాటు, బ్రిడ్జిలు, రోడ్ల అభివృద్ధి చేసి కాలనీలో సమస్యలు బస్తీల్లో తీర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సభ్యులు మాట్లాడుతూ వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఇటీవలనే కేసీఆర్, కేటీఆర్‌ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్‌కు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనంపై కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేసినందుకు బర్కత్‌పుర ఆర్టీసీ డిపోఎదుట అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో కార్మికులు, ఉద్యోగులు సీఎం కేసీఆర్, ఫ్లెక్సీలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిజాల గెల్వయ్య, ఎర్ర భీష్మ దేవ్, ధాత్రిక్ నాగేందర్ బబ్జి, సదానందు, బబ్లుసింగ్, అంబటి రవి తదితర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడ్లను రద్దు చేయాలి

ఆగస్టు 4న జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయండి

ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ,వి ప్రవీణ్

నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మికకోడ్లను రద్దు చేయాలని ఆగస్టు 4న జరిగే కార్మిక గర్జనను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ వి ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం విద్యానగర్ మార్క్స్ భవన్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆగస్టు 4న కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మిక గర్జన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్ఎల్ పద్మ, వి.ప్రవీణ్‌లు మాట్లాడుతూ కనీస వేతనాలు జీవోలను విడుదల చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సు విధానాన్ని రద్దు చేసి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి మీటర్ చార్జీలను పెంచాలని, మిడ్ డే మీల్స్ కార్మికులకు కనీస వేతనాలు



చెల్లించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు వివిధ ప్రయోజనాలను నేటి ధరలకు అనుగుణంగా ప్యాకేజీలను పెంచాలని కేజీబీవీ, మోడల్ స్కూల్స్, యుఆర్ఎస్ స్కూల్ లలో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్స్‌కి చెల్లించే వేతనాల్లో ఒక బేసిక్ ని నిర్ణయించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పిఆర్సిని పీఆర్సీని అమలు చేయాలని, కోరుతూ జరుగుతున్న కార్మిక గర్జనలో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మేష్, ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు వి కిరణ్, హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు రవీందర్ ,నిస్సార్, అఫ్జల్ ,వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని బీజేపీ హైదరా బాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం బూర్గుల రామకృష్ణా రావు భవన్‌లోని తెలంగాణ చీఫ్ ఎన్నికల కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. గౌతమ్ రావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో బోగస్ ఓట్లను గుర్తించా మని, వెంటనే ఆ బోగస్ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు.

గ్రూప్-2 వాయిదా వేయాలని ఈటలకు వినతి

నవతెలంగాణ-ఓయూ

గ్రూప్-2 పరీక్షలు వాయిదా కోసం రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మెన్ మిడతనపల్లి విజయ్ ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మెన్ ఈటెల రాజేందర్‌ని మంగళవారం గ్రూప్-2 అభ్యర్థులు కలిసి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులను విస్మరించిందని, ఎన్నో ఏళ్ల తర్వాత నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం పేపర్ లీకేజీలతోనే సరిపెట్టుకుందని, రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తారని మాకు నమ్మకం లేదన్నారు. మమ్మల్ని గందరగోళానికి గురి చేసి ఆగమేఘాల మీద గ్రూప్-2 పరీక్ష తేదీలను ప్రకటించిందని, మరో మూడు నెలల సమయం కావాలని ప్రభుత్వానికి, టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మన్ కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా విద్యార్థి నిరుద్యోగులను పట్టించుకోకుండా నిర్వహిస్తున్నారని రాజేందర్ ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా



ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎవ్వరూ అధైర్యపడవద్దని, నేను అండగా ఉంటానని, మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, మీ కోసం పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెనిన్, ప్రశాంత్, ప్రవీణ్, నిహారిక, సౌజన్య, రవి, అశోక్, నవ్య, నాగరాజ్, సురేష్, సురేందర్, నరేష్ కుమార్, రవీందర్, రేవతి, సుష్మ, ఆంజనేయులు,ఉపేందర్, కిరణ్, సుమన్, యువరాజ్, దిలీప్, రాజేందర్, సుమంత్, శివ, జనార్ధన్, సంపత్, కార్తీక్, వెంకట్, చైతన్య, నరసింహ, భరత్ పాల్గొన్నారు.

రెండో వారంలో మాదిగల విశ్వరూప మహాసభ

ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

నవతెలంగాణ-ఓయూ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకోసం నేడు ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ డిస్కోర్స్‌లో జరిగిన "ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ జన్నపాల మహేష్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఏంఎస్ఎఫ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ హాజం`య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు చివరి వారంలో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయాల న్నారు. వర్గీకరణ ఆశయ సాధనలో అంతిమ పోరాటానికి సిద్ధం కావాల ని,ప్రతి కళాశాల నుండి హాస్టల్ నుండి మాదిగ ఉపకులాల విద్యార్థులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, "హైదరా బాద్ జిల్లా కో ఇన్‌చార్జిలు, యడవెల్లి అజయ్ మాదిగ, జన్నపాల మహేష్ మాదిగ , హైదరాబాద్



జిల్లా కన్వీనర్ మామిడి ప్రశాంత్, మాదిగ కురుపటి అంజి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ



హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ బీజేపీ ఫ్లోర్ సెక్రెటరీ కక్కిరేణి చేతన హరీష్ వెంక టరెడ్డినగర్, వాసవి నగర్, శ్రీనివాసపురం, గణేష్ నగర్‌లో మంగళవారం పర్య టించారు. ఈ సందర్భంగా స్థానికుల పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. అనంతరం అధికారులకు వారి సమస్యలను తెలిపి సంబంధిత పనులను వారికి చూపించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ. డ్రయినేజీలకు మరమ్మతులు, మంచినీరు కలుషితమైతున్న ప్రదేశాల్లో కొత్తలైన్లు వేయాలని, పాడైన రోడ్డులో కొత్త రోడ్డు వేయాలని ఇలా పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జలమండలి డీజీఎం రజనీకాంత్, ఎఈ రవీందర్, డిఈ నాగమణి,ఎఈ సాయికిరణ్, స్థానికులు బిల్లకంటి యాదయ్య, శంకరయ్య పారుపల్లి హనుమంతరావు, పీసరిశంకర్, మల్లేష్ గౌడ్ రాగివెంకట్ రెడ్డి, అబ్దుల్ ఖలీమ్, జావేద్, శ్రీనివాస్, శశిధర్, చెల్లోజు ఎల్లాచారి ముసలంపల శివగౌడ్ పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు సత్కారం

నవతెలంగాణ-ఓయూ



లాలపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బండి.సంజయ్‌ను అయిన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సీఆర్.శ్రీనివాస్, జనరల్ సెకరేటరి ఎం. శ్రీనివాస్, సేకరేటరి కె.నాగరాజు, ట్రెజరర్ జి.మోహన్, ఉపాధ్యక్షుడు ప్రమోద్ కుమార్, కృష్ణా స్వామి, లక్ష్మి నారాయణ, పి.ముత్యాలు, సి.రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల ప్రకాష్ గౌడ్

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ నియోజక వర్గంలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన ప్రాంతాలలో సర్వం కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ సీని యర్ నేత నోముల ప్రకాష్ రావు గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. వర్షాలకు మురుగునీళ్ల పల ఇండ్లలోకి చేరాయి. ఆ నీళ్లు నిల్వ ఉండడం వల్ల దుర్వాసనలు, బ్యాక్టీరియాతో కూడిన కండ్ల సంబంధించిన వ్యాధిలకు గురువుతు న్నట్లు తెలిపారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు కూలినట్లు వాటి వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని నోముల విజ్ఞప్తి చేశారు.

డిప్యూటీ మేయర్‌కు వినతి

నవతెలంగాణ-ఓయూ



జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటో టిప్పర్, రిక్షా కార్మికులు మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డికి వారి కార్యాలయంలో మర్యా ద పూర్వకంగా కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. గతంలో స్వచ్ఛ ఆటో వాళ్లను కచ్చితంగా క్యూఆర్ కోడ్ స్కానర్ ఆటోకి పెట్టుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని రాంకీ అధికారులు తెలిపారని, దానికి కార్మికులు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. గతంలో జీహెచ్ఎంసీ ఇచ్చిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ సంబంధిత ఏరియా ఎస్ఎస్ఏ ద్వారనే కొనసాగించాలని డిప్యూటీ మేయర్‌ని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా డిప్యూటీ మేయర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఆటోటిప్పర్ రిక్షా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మైనారిటీ కమిషన్ వైస్‌చైర్మెన్‌గా శంకర్ లుక్ నియామకం



నవతెలంగాణ-అడిక్‌మెట్

మైనార్టీ కమిషన్ వైస్‌చైర్మెన్‌గా శంకర్ లుక్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకులు జయసింహ శంకర్‌లుక్‌ను సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఇందిరాపార్క్‌లో 5న జరిగే ధర్నాను విజయవంతం చేయండి : మేకల

నవతెలంగాణ-ఓయూ

ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నందు 5న, ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో అర్హత కలిగిన వారికి డబుల్ బెడ్ రూములు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం సీతాఫల్మండి బీజేపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, డిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాజ్ కుమార్ నేత, గణేష్ బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న పేదలందరూ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు దాటిన పేదలకు ఇచ్చిన ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను నెరవేర్చలేదని ఈ ప్రభుత్వం వెంటనే గద్దె



దిగాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి నియోజకవర్గ నుండి వేల సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని మేకల సారంగపాణి కృష్ణమూర్తి పేర్కొన్నారు. కార్యక్రమంలో మేకల సారంగపాణి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచ మల్ల కృష్ణమూర్తి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, అంబాల రాజేశ్వరరావు సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు స్వీట్ల పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా సంబరాలు నిర్వహించుకున్న కార్మికులు మం గళవారం కంటోన్మెంట్ డిపోలో సంబరాలు నిర్వహించారు. కంటోన్మెంట్ బసు డిపోలో కార్మికులు ఉద్యోగులు సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కని జాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ టీం సభ్యులు డిపో ఉద్యోగులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోని, రఘు,ఫహీమ్,సాయికిరణ్, యునుస్, హరీష్, రాకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

దేవి దిన్ బాగ్‌లో కూలిపోయిన పురాతన భవనం





నవతెలంగాణ -సుల్తాన్ బజార్

హనుమాన్ టెక్డిలోని దేవి దిన్ బాగ్ లోనీపురాతన భవనం గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షంతో మంగళవారం ఉదయం కూలిపోయింది అందులో ఉన్న వారికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు ఈ పురాతన భవనాన్ని గోషామహల్ సర్కిల్-14 జిహెచ్ఎంసి అధికారులకు సందర్శించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు పక్కనే ఆర్య కన్య విద్యాలయ పాఠశాల ఉండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



నూతన సీసీరోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-బంజారా హిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్‌లోని నూతన సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులు మంగళవారం పరిశీలించారు. రోడ్ నెంబర్ 10 అండ్11, జూబ్లీహిల్స్‌రోడ్డు నెంబర్72లో జరుగుతున్న రోడ్డు పనులను ఈఈ విజయ్‌కుమార్, కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ రోడ్లు వేయటానికి అన్ని శాకల అనుమతులు కావాలని, ప్రభుత్వ ప్రధాన అధికారులతో పాటు పాలకులు దానికి సహకరించాలని ఈ ఈ విజయ్ కుమార్ కార్పొరేటర్‌ని కోరారు. ఒకసారి రోడ్డు వేసిన తర్వాత తవ్వకాలు చేపట్టడం వలన అనేక తప్పిదాలు ఇబ్బందులు చోటు చేసుకుంటున్నాయని మళ్లీ వెంటనే సరిచేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అవసరం ఉన్న చోట నూతన సీసీరోడ్డు పనులు చేపట్టడం, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం



చాలని, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధి కారులు ఈఈ, ఏఈ వెంకటేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జయ చంద్ర,స్థానిక బస్తీ ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ప్రవీణ్, యాది, ఈశ్వరయ్య, బాబురావు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం సాహసోపేత నిర్ణయం

వి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ముషీరాబాద్



తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం చేయడం సాహ సోపేతం అని జీహెచ్ఎంసీ స్టాండింగ్ మాజీ కమిటీ సభ్యులు వి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ముషీరాబాద్ డిపో వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి, ఆర్టీసీ కార్మికు లకు స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే తలమానికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ బిజెపి పార్టీలు వారి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పథకాలను అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి కిషన్ రావు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ కుమార్ ,నేత శ్రీనివాస్, కల్పనా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం నెరవేరింది

హైదరాబాద్ డిపో-1 డీఎం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఆర్టీసీ కార్మికుల చిరకాల స్వప్నం నెరవేరిందని హైదరాబాద్ డిపో-1 డీఎం కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం గౌలిగూడాలోని డిపో1 లో సీఎం కెసిఆర్ చిత్రపటానికి ఆర్టీసీ ఉద్యోగులతో కలిసిపాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో కలవడం వల్ల ఆర్టీసీ కార్మికుల్లో చిరకాల స్వప్నం నెరవేరిందనే భరోసా కలిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఉద్యోగులం



దరూ హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పారు. అసిస్టెంట్ మేనేజర్ స్వాతి, ఆర్టీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు ఎం.వెంకన్న, అకౌంటెంట్ బి.ఎస్.రెడ్డి, స్టోర్ సూపర్‌వైజర్ డిఎస్ దేవ ప్రియం ప్రకాష్‌రెడ్డి ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు అండగా హైదరాబాద్ జిందాబాద్

-మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రజలకు అండగా హైదరాబాద్ జిందాబాద్ ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి శివ నారాయణ అన్నారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఫిలింనగర్ జ్ఞాని జైల్ సింగ్ నగర్ బస్తీలో 200 చీరలు పంపిణీ చేశారు. ఈ చీరలు మాజీ ఎమ్మెల్యే వాసిరెడ్డి శివ నారాయణ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ఫౌండర్ చైర్మెన్ పాశం యాదగిరి,ఖైరతాబాద్ జోన్ అధ్యక్షు రాలు బి.మాధవి, ఖైరతాబాద్ నియోజకవర్గ సీపీఐ(ఎం) నాయకులు కిరణ్,కన్వీనర్ తెలంగాణ సోషల్ మీడియా ఫోరం, కర్ణాకర్,కే.సమ్మయ్య, నాయకులు కృష్ణ ,బస్తీవాసులు శ్రీనివాస్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

అన్ని వర్గాల ప్రజలు కష్ట సుఖాలు తెలిసినవాడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మంగళవారం రాంనగర్ చౌరస్తాలో ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు స్వీట్లు పంచారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆర్టీసీలో పనిచేస్తున్న 43 వేల మంది కార్మికులు ప్రభుత్వ ఉద్యోగాలుగా మారను న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజస్, వై శ్రీనివాసరావు, నర్సింగ్ ప్రసాద్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మన్నె దామోదర్ రెడ్డి, ఆకుల అరుణ్ కుమార్ ,కొండా శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శివ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి,పూ న గోరఖ్నాథ్, శంకర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, కొండమడుగు మధు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కార్మికుల పక్షమే

జి.రాంబాబు యాదవ్

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటూ కుల అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని బి ఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ అన్నారు. బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం బస్సు భవన్ వద్ద ఆర్టీసీ విలీనంపై రాష్ట్రపతి నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కార్మికుల శాసనసభ్యులు తెలుసు కాబట్టి వీఆర్ ఏలను ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేశారని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల దాదాపు 43 వేల మంది ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్ పులిమామిడి నారాయణ, బి ఆర్ టి యు ఉపాధ్యక్షులు సిల్వర్ ప్రభాకర్ వేముల మారయ్య రాష్ట్ర కార్య దర్శి బి.శివశంకర్ మారుతి నిర్మలరెడ్డి దుర్గం శీను కిరణ్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వంలో విలినం చేసిన సందర్భంగా బీఅర్ ఎస్ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ పులి జగన్ సీనియర్ నాయకులు గరి గంటి రమేష్, మురళి కృష్ణ, నగేష్ గౌడ్, తదితరల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -అంబర్‌పేట



6వ తేదీ వరకు తాజ్ ఫలక్‌నుమాలో 'ఫుడ్ పాప్-అప్' కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పింక్ సిటీ రాంబాగ్ ప్యాలెస్ నుంచి ఐకానిక్ సువర్ణ మహల్ అద్భుతమైన వంటకాలను నగరంలోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌కు తీసుకొస్తున్నారు. ఈ ఫుడ్ పాప్-అప్ జూలై 29 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరుగుతుంది. ఈ మహోన్నత పాకశాస్త్ర వైభవం రాజస్థాన్‌లోని అద్భుతమైన రుచులను అందిస్తుంది. జైపూర్‌లోని రాంబాగ్ ప్యాలెస్‌కు చెందిన చెఫ్ పాకశాస్త్ర నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా విజయ్ శ్రీకెంట్, ఏరియా డైరెక్టర్, ఆపరేషన్స్ అండ్ జనరల్ మేనేజర్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ మాట్లాడుతూ 'తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద ప్రతిష్టాత్మక సువర్ణ మహల్ నుంచి ఫుడ్ పాప్-అప్‌ను నిర్వహిస్తున్నట్టు ప్రకటించడం సంతోషంగా ఉందని తెలిపారు. సువర్ణ మహల్ - రాంబాగ్ ప్యాలెస్ జైపూర్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన మా చెఫ్ నీరజ్ యాదవ్ చేత ప్రత్యేకంగా తీర్చిదిద్దబడిన ఈ వంటకాలు రాజస్థాన్ మహోన్నత వారసత్వం, ఆహ్లాదకరమైన రుచులకు ఒక నివాళిగా ఈ అద్భుతమైన కలినరీ కార్యక్రమం నిలుస్తుంది' అని తెలిపారు.

పదన్నోతులు కల్పించండి

- పౌరసరఫరాల శాఖ కమిషనర్‌కు టీఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శుల వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్ మంగళవారం పౌరసరఫరా శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఐఏఎస్‌ని కలిసి ఆ శాఖలోని వివిధ క్యాడర్లలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల గురించి చర్చించారు. ముఖ్యంగా సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్, డిప్యూటీ తహశీల్దార్, సహాయ పౌర సరఫరా అధికారి పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని వారు కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ.. జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఒక్క రోజులో ఇస్తానని వాగ్దానం చేస్తూ.. మిగిలిన ప్రమోషన్లు అతి త్వరలో ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీఆర్వో యూనిట్ కార్యదర్శి సుధీర్, సంయుక్త కార్యదర్శులు విద్యాసాగర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కవులు, కళాకారులు పరిశుద్ధ ఆత్మ కలవారు

- ఆచార్య కొలకలూరి ఇనాక్



నవతెలంగాణ-కల్చరల్

కవులు కళాకారులు పరిశుద్ధ ఆత్మ కలవారని వారే సమాజానికి దిశానిర్దేశం చేస్తారని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. డాక్టర్ ఆలూరి విల్సన్ జన్మదినం సందర్భంగా శ్రీత్యాగరాయ గాన సభలోని కళా దీక్షితులు కళా వేదిక పై ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వహణలో కవిసమ్మేళనం నృత్య సంగీత కార్యక్రమాలు పది గంటలు నిరాటంకంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ పుట్టిన రోజును పబ్‌లో క్లబ్‌లోనో కాక కళాకారుల కవుల మధ్యన విల్సన్ జరుపుకోవటం అభినందినీయన్నారు. సాహిత్యం సమాజ ప్రగతికి, మానవాళి అభ్యుదయానికి దోహదపడుతుందన్నారు. నారాయణ స్వామి వ్యాఖ్యానంలో ఇనాక్‌కు దాశరథి స్మారక పురస్కారం, హాస్య అవధాని శంకరనారాయణకు సినారె స్మారక పురస్కారం, గాయని ఇంధిరకు వాణీ జయరాం స్మారక పురస్కారం, కవి డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు లలిత సంగీత గీతాచార్య పురస్కారం, నటుడు మాణిక్యకు గుర్రం జాషువా పురస్కారం, అంజనీకుమారికి సావిత్రి బాయి పూలే స్మారక పురస్కారం, సినీ నిర్మాత చౌదరికి రామానాయుడు స్మారక పురస్కారం తో పాటు పలువురు కవులు కళా కారులకు పురస్కారాలు బహుకరించారు.

ప్రతీ విద్యార్థి చదువులో రాణించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



నవతెలంగాణ -ఉప్పల్

విద్యార్థులు చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ తాత్కాలికంగా భవనంలో నిర్వహిస్తున్న డిగ్రీ మొదటి సంవత్సరం ఓరియంటేషన్ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ఉన్నత స్థానాలకు ఎదిగి పాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ, అధ్యాపకులు డాక్టర్ తిరుపతయ్య, విశ్వనాథ్, గీత, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రసాగర్, డాక్టర్ మురళీకృష్ణ , ఉప్పల్ సబ్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, చింతల నరసింహారెడ్డి, జెసిబి రాజు, నాగి రెడ్డి, లోకేష్,అశోక్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-శామీర్‌పేట

టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు తూముకుంట మున్సిపాల్టీ పరిధిలోని టీఎస్ ఆర్టీసీ హాకింపేట బస్ డిపోలో మంగళవారం మేనేజర్ భవభూతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి డీఆర్ఎం భీంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం డీఆర్ఎం, డిపో మేనేజర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తం గా 43,370 మంది ఉద్యోగస్తులు ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హకీంపేట్ డిపో ఉద్యోగస్తులు అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఆఫీస్ సూపర్వైజర్ ఆంజనేయులు, యూనియన్ నాయకులు ఆర్ఆర్.రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత విద్య ప్రమాణాలతో కేజీఆర్ కళాశాల

- చైర్మెన్ కె.గోవింద్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

అత్యున్నత విద్య ప్రమాణాలతో కేజీఆర్ కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కళాశాల చైర్మెన్ కె.గోవింద్ రెడ్డి తెలిపారు. మంగళ వారం నాగారం మున్సిపాల్టీ, రాంపల్లి గ్రామంలోని కేజీఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల ఇష్టా గోష్టి సమావేశంలో మాట్లాడారు. కేజీఆర్ కళాశాలలో ఎంబీఏ కోర్సును 2008లో ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 240 సీట్లతో ఏఐసీటీఈ అనుమతితో నాలుగు సెక్షన్లను 2011 సంవత్సరం నుంచి ఏం ఫార్మసీ కోర్సును పూర్తిస్థాయి 45 సీట్లతో 2019 నుంచి బీ ఫార్మసీ కోర్సును ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతితో నిర్వహిస్తున్నమన్నారు. ఈ కోర్సులని ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధంగా నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ ఏడాది పీసీఐ అనుమతితో బీఫార్మసీ కోర్సు సీట్ల సంఖ్య 60 నుండి 100కు పెంచిన ట్లు తెలిపారు. కళాశాలను బలమైన బ్రాండ్‌గా మార్చడానికి వివిధ విద్య సంబంధమైన చర్యలను చేపట్టినట్లు తెలిపారు. బీఫార్మసీ విద్యార్థులకు కళాశాల యాజమాన్యానికి చెందిన ఫార్మసీ పరిశ్రమలలోనే 100 శాతం కొలువుల కల్పించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎంబీఏ విద్యార్థులకు వివిధ పరిశ్రమల్లో క్యాంపస్ నియామక చర్యలను చేపట్టినట్లు తెలిపారు. ఎంబీఏ, ఎం ఫార్మసీ, బీఫార్మసీ విద్యార్థులకు వివిధ అనుబంధ పరిశ్రమలలో అవగాహన ఒప్పందాలు చేసుకొని వారిని పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నామన్నారు. విద్యార్థులు అందరికీ విద్యా విషయాలలో తోడుగా ఉండటానికి మార్గదర్శకత్వం కోసం గురువులతో కూడిన టీవీలను ఏర్పాటు చేసి అనుక్షణం విద్యార్థులను పర్యవేక్షిస్తున్నామన్నారు. కేవలం ఫీజుల నియంత్రణ కమిటీ నిర్ణయించిన ఫీజులతో మాత్రమే యాజమాన్యం కోట సీట్లను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. లాభాపేక్షతో కాకుండా నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన ధ్యేయంగా కళాశాల నిర్వహిస్తున్న మన్నారు. ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్ పీవీ.రమణారావు, కళాశాల యాజమాన్య ప్రతినిధి దీపాలి ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రొఫెసర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డును పరిశీలించిన చామకూర మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మంత్రి చామకూర మల్లారెడ్డి తన సొంత నిధులతో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని తుమ్మ చెరువు కట్టపై నిర్మించిన సీసీ రోడ్డును మంగళవారం మంత్రి తనయుడు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికానర్సింహ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పానుగంటి సుహాసినీలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామన్నారు. మర్రి దీపికానర్సింహారెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్య తిరుగుతూ ప్రతి ఒక్కరినీ మనసార పలకరించే మనస్సు ఉన్న మహారాజు ప్రజల మనిషి మల్లారెడ్డిని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మర్రి నర్సింహా రెడ్డి,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తారు



● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశంలోనే రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి మూడవసారి (హ్యాట్రిక్)మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ధీమా వ్యక్తం చేశారు. 'ప్రగతి యాత్ర'లో భాగంగా 93వ రోజు మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతాలలో వివిధ విభాగాల అధికారులు, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలో పూర్తి చేసిన రోడ్లు, డ్రయినేజీ వంటి అభివృద్ధి పనులు పరిశీలించారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారు అందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కాలనీ అభివృద్ధి సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులతో కలిసి కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొనివస్తే, వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని తెలియచేసారు. అనంతరం ఎమ్మెల్యేను ఆయా కాలనీవాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం అప్పల నాయుడు , జీహెచ్ఎంసీ డీఈఈ రూప దేవి, పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, కాలనీ అధ్యక్షులు అడ్వకేట్ ఎస్.కమలాకర్, ఆంజనేయులు , సుబ్బా రాయుడు, మూర్తి, చారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాపు సంక్షేమ సంఘం నాయకులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నిన్న జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కాపు సంక్షేమ భవనానికి 5 ఎకరాల స్థలం కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా



మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాపు సంక్షేమ సంఘం నాయకులు ఎ మ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని చింత లోని తన కార్యాలయం వద్ద కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఒక్క వర్గానికి సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బులాపూర్ నియోజకవర్గ కాపు సేవ సమితి అధ్యక్షులు సత్తి ఏసు బాబు, డేగా కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, సురేష్, రామచంద్రరావు, సూర్యచంద్రరావు, స్వీట్ సత్యనారాయణ, పరమేష్, సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై తప్పుడు ఆరోపణలు తగదు..

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటివరకు జరుగుతున్న అభివృద్ధి పనులపై మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, స్థానిక బీజేపీ నాయకుల గతానికి ఇప్పటికి నిశితంగా పరిశీలించి మాట్లాడాలని వారు చేసే తప్పుడు ఆరోపణలను తీవ్రంగా



ఖండిస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఎన్ఎంసీఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, సురేష్ రెడ్డి, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం కోలను గోపాల్ రెడ్డి టీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా...వారు మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామ పంచాయితీగా ఉన్నపుడు నెలకొన్న పరిస్థితులు,అదే విధంగా నూతన మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత జరిగిన పలు అభివృద్ధి పనుల రూపంలో నెలకొన్న పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడ్డాక బీఆర్ఎస్ పాలనలో చిత్తశుద్ధితో ఆయా డివిజన్‌లలో అనేక నిర్మాణ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ,,ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహయ సహకారాలతో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సారధ్యంలో మా డిప్యూటీ మేయర్ ,కమీషనర్ , కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లపుడూ సమిష్టిగా కృషి చేస్తున్నాంమన్నారు. బీజేపీ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

జోనల్ కమిషనర్ రవికుమార్‌ని మంగ ళవారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాద వ్ కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకి ప్రధాన రహదా రులు బాగా దెబ్బ తిన్నాయని తెలిపారు. ద్వా రకమయి కాలనీ రోడ్ ,భర త్ నగర్ మెయిన్ రోడ్డు, ఆర్టీసి కాలనీ మెయిన్ రోడ్, సంతోషి మానగర్ మెయిన్ రోడ్లు బాగా దెబ్బ తిన్నా యని చెప్పారు. ప్రజలకు ప్రతి రోజు ఉపయోగపడే రో డ్లు అని, వీటిని తక్షణమే బాగు చేయాలని కార్పొరేటర్ కోరారు. అదే విధంగా ప్రతి వర్షానికి ఇబ్బంది పడే దీన్ దయాళ్ నగర్ ప్రజల కష్టాలు తీర్చాలని ఆమె కోరారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



విద్యార్థులకు సామాజిక విలువలు ఎంతో అవసరం

● శ్రీ చైతన్య పాఠశాల ఏజీయం శివరామకృష్ణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యావ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక మార్పుల కనుగుణంగా విద్యతోపాటు సామాజిక విలువలతో కూడిన అంశాల గూర్చి తెలుపుతూ విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నామని చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం శివరామకృష్ణ అన్నారు. మంగళవారం "స్మార్ట్ లివింగ్" కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు గాను "హరిత భారత్" కార్యక్రమంలో భాగంగా(క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా) పై అవగాహన కల్పిస్తూ చింతల్ డివిజన్ లోని పాఠశాల ప్రాంగణంలో అధ్యాపక బృందం, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పురవీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పర్యావరణం పట్ల సామాజిక స్పృహ, వ్యక్తిగత పరిశుభ్రత ,సమాజ శ్రేయస్సు, కోసం సాటి మనిషి చేపట్టాల్సిన కనీస బాధ్యతల గురించి క్షుణ్ణంగా వివరించారు .భావితరాల కు దిక్సూచిగా నిలిచే విధంగా తమ విద్యార్థులను తయారు చేస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి బోయపాటి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులను అన్ని రకాలుగా వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నామని క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా యొక్క లక్ష్యాన్ని విద్యార్థుల్లో పొందుపరచడానికి విశ్లేషనా త్మకతతో కూడిన క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీలో భాగంగా పరిసర ప్రాంతాల్లోని రహదారుల వెంట క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా యొక్క ఆవశ్యకతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. వి. పద్మజ,డీన్.ప్రసాద్ ,సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ మాజీ ఎంపీపీ కొలను కృష్ణారెడ్డి రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియపరచిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



దళిత జనోద్ధరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బోయినపల్లిలోని మల్లారెడ్డి గార్డెన్‌లో దళిత బంధు పథకంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా నేటినుండి ప్రారంభించిన పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారంలో నిరవహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1100 మంది దళితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలతో మరియు అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో ఉంచారని, నేడు దళితులు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు వెళ్లేందుకు దళిత బంధు ద్వారా వారికి పది లక్షల రూపాయలు అందించి జీవితంలో వారి ఉన్నతకి సహాయ పడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు వారు ఎంచుకున్న వ్యాపారానికి సంబంధించి ముందుగా అవగాహన పెంచుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ అందించే రుణం ద్వారా ఆర్థిక ఉన్నతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ పథకానికి సంబంధించి ఎవరైనా బయట వ్యక్తులు కానీ, కార్యకర్తలైనా సరే లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, కార్పొరేటర్లు మహేశ్వరి శ్రీహరి, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, సబీయా గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అల్లా పూర్ డివిజన్ పర్వత్ నగర్‌లో 59 జీవో ప్రకారంగా రెగ్యులర్ అయిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్టాలను అందజేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందజేత

● ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నె రాజు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని సూరారం విలేజ్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే దూరప్రాంతాల నుండి వచ్చే సుమారు 200 మంది విద్యార్థులకు బస్సు పాసులను మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నె రాజు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సునీత, ఆర్.వి. రాజు, కేపీ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నె రాజు...దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతోనే సొంత ఖర్చులతో బస్సు పాసులు అందిస్తున్నామని తెలిపారు.విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

"చలో కోరుట్ల" ఆత్మగౌరవ, రాజకీయ యుద్ధభేరి సభ విజయవంతం చేయాలి

● రాష్ట్ర అధ్యక్షులు రామా శ్రీనివాస్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పద్మశాలీలు రాజ్యాధికార సాధ న కోసం ఆగస్టు 13 న తలపెట్టిన చలో కోరుట్ల పేరుతో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మశాలి



ఆత్మగౌరవ సభ (పద్మశాలి రాజకీయ యుద్ధభేరి) సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామా శ్రీనివాస్ పిలుపుని చ్చారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మశాలి సంఘం, అధ్యక్షులు ఏర్వ శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ లోని పద్మశాలి సంఘ కార్యాల యంలో నిర్వహించిన "ఛలో కోరుట్ల గోడపత్రిక ఆవిష్కరణ"కు ఆయనతో పాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, వేముల బాలరాజ్, బింగి నవీన్ నియోజకవర్గంలోని స్థానిక సంఘాల అధ్యక్షులు,కార్యవర్గం కులబంధవులు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న వస్త్రోత్పత్తి రంగంలో పద్మశాలీల సృజనాత్మకతన జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందన్నారు. కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభకు పద్మశాలి కుల బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సలహాధరులు పెద్ది మల్లేష్, భేతి యాదగిరి, శ్రీనివాసులు, లక్ష్మీనరసయ్య, వడిచెర్ల మారుతి, వర్కల బాలాజీ , చింతల్ సంఘం అధ్యక్షులు పాలడుగు సత్యనారాయణ, సూరారం సంఘం అధ్యక్షులు కంది శ్రీరాములు, శ్రీరామ్ నగర్ సంఘం అధ్యక్షులు నారా వెంకటేశం, షాపూర్ నగర్ సంఘం అధ్యక్షులు గజం శ్రీనివాస్, హౌసింగ్ బోర్డు సంఘం అధ్యక్షులు మధుసూదన్, భగత్‌సింగ్ సంఘం అధ్యక్షులు చిట్యాల నరేష్, కులబంధవులు శ్రీనివాస్, బి.లక్ష్మణ్,గణేష్, సి.ఆంజనేయులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.రవీందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ఆ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం డాక్టర్ ఎం.సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రవీందర్ మాటాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖలో దాదాపుగా 25శాతం వివిధ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం 2015 నుంచి విద్యా రంగ ప్రయోజనాల కోసం సమీక్ష చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. పదోన్నతులు, నియామకాలు చేపట్టకపోవడం వల్ల పర్యవేక్షణ అధికారులు, ఉపాధ్యాయులు లేక ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయని తెలిపారు. అనేక మంది ఉపాధ్యాయులు పదోన్నతి పొందకుండా సర్వీసు నుంచి పదవి విరమణ చేయుచున్నారని గుర్తుచేశారు. వెంటనే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కోర్టుల్లో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని, పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర హామీలతో పాటు నూతన పీఆర్సీ కమిటీని నియమించి వెంటనే దేశంలోనే అత్యంత ధనిక రాష్ట్రంగా మధ్యంతర భృతిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో సర్దుబాటు పేరుతో అక్రమ డిప్యూటేషన్లు వేసి ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతున్నారని, 2020లో నియమించినట్టుగా స్టాఫ్ పాటర్న్‌కు సరిపడా వీవీలను, పాఠశాలలో సర్వీస్ పర్సన్స్. నియమించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, మెరుగైన యూనిఫాంలు సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రామానందయ్య, జిల్లా కమిటీ నాయకులు కె. సీతారామశాస్త్రి, పి. వెంకటేశ్వర ప్రసాద్, పి. సోమిరెడ్డి, అందేకర్ రవి, వి. కామేశ్వరి, అర్షియా ఫర్హత్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

- పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చుటకు తక్షణమే ప్రమోషన్ల షెడ్యూల్‌ను విడుదల చేసి ఆ ప్రక్రియను పూర్తి చేయాలని పీ ఆర్టీ యు ూ టీ ఎ స్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి తిరుపతి రెడ్డి కోరారు. 2023 సంవత్సరానికి పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు సందర్భంగా మంగళ వారం చార్మినార్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సిటీ మోడల్, ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ఉపాధ్యాయులందరికీ సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీపీఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, మెడికల్ బిల్లులు చాలా కాలం నుంచి ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పెండింగ్ బిల్లులను వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ చార్మినార్ మండల శాఖ అధ్యక్షులు జి. ఆంజనేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఇష్రత్ సుల్తానా, రాణా సలీం, సైదాబాద్ మండల అధ్యక్షులు మందాడి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆశాజ్యోతి, మౌనిక, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఒరుగ బెట్టింది ఏమీలేదు'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జనాభా ప్రాతపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, గత పది సంవత్సరాలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఒరుగ పెట్టింది ఏమీలేదని,జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కోసం బీసీలు ఆత్మగౌరవం పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి వి.హెచ్.హన్మంత్ రావు,మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యలు అన్నారు. బీసీల సంఘటిత శక్తిగా కొనసాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పిలుపు నిచ్చారు. ప్రతీ పార్లమెంట్ పరిధిలో మూడు అసెంబ్లీ స్థానాలకు తగ్గకుండా జనాభాలో సగం పైగా ఉన్న బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నట్లు వారు చెప్పారు. ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా బీసీల ఐక్య వేదిక సదస్సు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మల్లాపూర్ పరిధిలోని వైఎఆర్ గార్డెన్ లో రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి అధ్వర్యంలో మెడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఎన్.శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ ఐక్య వేదిక సమావేశానికి వీహెచ్ తో పాటు మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య పాల్గొని ప్రసంగించారు. దేశం, రాష్ట్రంలో బీసీలకు సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. రాజీవ్ గాంధీ పంచాయితీ చట్టం తీసుకువచ్చి బీసీలకు 33 శాతం స్థానిక సంస్థలో రిజర్వేషన్లు కల్పించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఐఐటి, ఎన్ఐటి వంటి పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది కూడా కాంగ్రెస్ అని అన్నారు. బీసిలు నేటికీ విద్యా, రాజకీయంగా చాలా వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశస్థాయిలో కూల గణన జరిగి కుల ప్రాతిపదికన స్థానాల కేటాయింపులు ఉండాలని, అప్పుడే బీసిలు అభివృద్ధి చెందుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదిశగా ప్రయత్నం చేయాలని విన్నవించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు సముచిత స్థానం తప్పక కల్పిస్తుందని హామీ ఇచ్చారు. నెహ్రూ, గాంధీల కుటుంబ సేవలు ఈ దేశ అభివృద్ధికి, బడుగు, పేద వర్గాలకు ఎంతగానో చేసినట్లు తెలిపారు. ఆనాటి గాంధీ నెహ్రూ కాలం నుండి ఈనాటి వరకు దేశంలో బీసీలకు ప్రాతిపదిక సముచిత న్యాయం కల్పించింది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, పిసిసి వైస్ ప్రెసిడెంట్ జగదీష్, పిసిసి వైస్ ప్రెసిడెంట్ జంగయ్య యాదవ్, పిసిసి జనరల్ సెక్రెటరీ జైపాల్, ఐ ఎన్ టి యూ సి స్టేట్ జనరల్ సెక్రెటరీ మిద్దేల జితేందర్, పిసిసి స్పోక్ పర్సన్ గౌరీ సతీష్, శేఖర్ మామ, పిసిసి సెక్రెటరీ అమరేందర్ రెడ్డి, దేపా భాస్కర్ రెడ్డి, కొత్త మనోహర్ రెడ్డి బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మాజి జెడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, ప్రోటోకాల్ రాష్ట్ర ప్రోటో కాల్ బంగారు బాబు, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బర్రె రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ గౌడ్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా జనరల్ సెక్రటరీ వినోద్ చారి, జిల్లా అధికార ప్రతినిధి మైలారం సులోచన, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ వి.ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్ మనోహర్,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



డా. హిప్నో పద్మాకమలాకర్‌కు ఉత్తమ సామాజిక సేవా పురస్కారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ హిప్నాటిస్ట్, కౌన్సెలింగ్ సైకలాజిస్ట్ డా. హిప్నో పద్మాకమలాకర్ ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ హైదరాబాద్ నవభారత్ 6వ వార్షికోత్సవం పురస్కరించుకుని 2022-23 ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందజేశారు. రీజియన్ చైర్ పర్సన్ లయన్ ఆర్.జగన్నాథం, జోనల్ చైర్ పర్సన్ లయన్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమాండెంట్ బ్రిగేడియర్ సురేష్ గంగాధరన్, లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు, లయన్ డాక్టర్ కె. యాదయ్య గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో సద్వినియోగం అవుతున్నాయని కొనియాడారు. అంకిత భావం, చిత్తశుద్ధి కలిగిన సామాజిక కార్యకర్తలు లయన్స్ క్లబ్ ద్వారా ప్రజా సేవలో పాల్గొనడం అభినందనీయం అని అన్నారు. పాఠశాలలు, కళాశాలలతో పాటుగా మురికి వాడల్లో నివసించే ప్రజలకు అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ సామాజిక చైతన్యం అందించడం గొప్ప విషయం అని అన్నారు. భవిష్యత్తులోనూ ఈ తరహా సామాజిక, ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విరివిగా చేపట్టాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నవభారత్ అధ్యక్షులు లయన్ బెల్లంకొండ వినయ్, లయన్ జి.కృష్ణవేణి, లయన్ బి. వనిత, లయన్ డాక్టర్ గీత, లయన్ స్వరూపారాణి ,లయన్ విద్యా సాగర్, లయన్ హర్ష,లయన్ రాంప్రసాద్, లయన్ సత్యనారాయణ, లయన్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు నూతనంగా నియమితులైన సుమన్ రావును బాలాపూర్ మండల సీపీఐ సెక్రెటరీ అయోధ్య వెంకటరమణా రెడ్డి, ఏ.ఐ.టి.యు.సి. మండల కార్యదర్శి ఎం.నరేందర్ సుమన్ రావులు పూల మాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు.ప్రస్తుతం బాలాపూర్ మండలంలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,అర్హులైన వారికి డబల్ బెడ్ రూం ఇండ్లు,వృద్ధాప్య పెన్షన్లు, ఒంటరి మహిళలకు పెన్షన్లు,దళిత బంధు, బీసీ బంధు తదితర సంక్షేమ పథకాలు అమలు వర్తింప చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసుల పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఉచితంగా బస్సు పాస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. విద్యార్థులు పాఠశాలకు సమయానికి వచ్చి ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఉండకూదనే బస్సు పాసులు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచిస్తుందని పేర్కొన్నా రు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, ఐఐటీ వంటి విద్యా సంస్థలను స్థాపించి స్కాలర్‌షిప్ అందజేసిందని గుర్తు చేశారు. పాఠశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించి పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రతి పేద కుటుంబానికి విద్యను చేరువ చేసిందని చెప్పారు.ప్రభుత్వ హాస్టళ్లను ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ దేనని గుర్తు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌పై పార్లమెంట్‌లో కుదుపు

ఉభయ సభల్లో మూడేసి బిల్లులు ఆమోదం



న్యూఢిల్లీ: మణిపూర్ సమస్య పార్లమెంటును మంగళవారం కూడా కుదిపేసింది. పార్లమెంట్ ఉభయసభలు వాయిదాల పర్వం తొక్కాయి. హింసాత్మక మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన ప్రతిపక్షాల ఆందోళనతో ఉభయసభలు దద్దరిల్లాయి. ఈ గందరగోళం నడుమే, సమగ్ర చర్చ లేకుండా ఉభయ సభల్లో చెరో మూడు బిల్లులు ఆమోదించు కున్నారు. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైన వెంటనే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను నిర్వహించేందుకు ప్రయత్నించారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు పట్టుకొని వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు హోరెత్తించారు. దీంతో సభ కేవలం 16 నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన నడుమ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీ పరిపాలన సేవల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు సభ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో జనన మరణాల నమోదు బిల్లును ఆమోదానికి కేంద్ర హోం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ప్రతిపాదించారు. దీనిపై బీజేపీ ఎంపీ గుమన్ సింగ్ డమోర్, వైసీపీ ఎంపి ఎన్.రెడ్డప్ప, శివసేన (షిండే) ఎంపీ రాహుల్ రమేష్, బీఎస్పీ ఎంపీ సంగీతా ఆజాద్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడిన తరువాత, హోం సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానమిచ్చారు. ఆ తరవాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అనంతరం కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మినరల్ డవలప్‌మెంట్ సవరణ బిల్లు ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. దీనిపై బీజేపీ ఎంపీ గోపాల్ చినయ్య శెట్టి, బీజేడీ ఎంపీ పినాకి మిశ్రా, శివసేన (షిండే) ఎంపీ కృపాల్ బాలాజీ, బీఎస్పీ ఎంపీ మలూక్ నగర్ మాట్లాడారు. అనంతరం మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధాన మిచ్చారు. తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకు న్నారు. రాజ్యాంగ (ఎస్సీ) ఆర్డర్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ఆమోదం కోసం సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై బీజేపీ ఎంపీ సంధ్యా రాయ్, వైసీపీ ఎంపీ జి.మాధవి, బీఎస్పీ ఎంపీ సంగీతా ఆజాద్ మాట్లాడిన తరువాత కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. తరువాత సభను నేటీ (బుధవారం)కి వాయిదా వేశారు.

రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

రాజ్యసభలోనూ అదే సీన్ కొనసాగింది. రాజ్యసభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు తమ ఆందోళన కొనసాగించాయి. మణిపూర్‌పై చర్చ కోసం రూల్ 267 కింద ప్రతిపక్షాలు ఇచ్చిన 60 నోటీసులను రాజ్యసభ ఛైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ తిస్కరించారు. అధికార పార్టీ సభ్యులు రూల్ 176 కింద ఇచ్చిన నోటీసులను ఆమోదించారు. ప్రతి పక్షాలు నినాదాలతో ఆందోళన చేపట్టారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన మధ్యే ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ఛైర్మెన్ ధన్‌ఖర్ ప్రయత్నించారు. మణిపూర్ సంక్షోభంపై ప్రధాని మోడీ ప్రకటనకు పదే పదే డిమాండ్ చేసినా పట్టించుకోకపోవడంతో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఈ సందర్భంగా ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ మణిపూర్ అంశంపై ప్రధాని మాట్లా డటం లేదనీ, తాము 11 రోజుల నుంచి ఎదురు చూస్తు న్నామని అన్నారు. సభలో ప్రభుత్వం ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదని అన్నారు. ప్రశ్నోత్తరాల అనంతరం సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర న్యాయ శాఖ మంత్రి అడ్వకేట్ సవరణ బిల్లును, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ పిరియాడికల్స్ బిల్లును ప్రవేశపెట్టారు. తరువాత కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ జీవ వైవిధ్య సవరణ బిల్లును ఆమోదం కోసం ప్రతిపాదించారు. ఈ బిల్లుపై బీజేడీ ఎంపీ సులతా డియో, భువనేశ్వర్ కలిట, బ్రిజ్‌లాల్, వైసిపి ఎంపిలు అయోధ్య రామిరెడ్డి, వి.విజయసాయి రెడ్డి, టీఎంసీఎం ఎంపీ జికె వాసన్, బీఎస్పీ ఎంపీ రామ్‌జీ మాట్లాడిన అనంతరం కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించి, సభను నేటి (బుధవారం)కి వాయిదా వేశారు.

కదం తొక్కిన ఇషాన్, గిల్

- భారత్ 351/5
- రోహిత్, కోహ్లికి విశ్రాంతి

టరోబా: నిర్ణయాత్మక మూడో వన్డేలోనూ టీమిండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్ సెంచరీ భాగస్వామ్యంతో కదం తొక్కారు. బ్రియాన్ లారా స్టేడియంలో మంగళవారం ప్రారంభమైన మూడో, చివరి వన్డేలో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్-శుభ్‌మన్ గిల్ అద్భుత ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 143పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇషాన్ కిషన్ కేవలం 43బంతుల్లో 5ఫోర్లు, 2సిక్సర్ల సాయంతో అర్ధసెంచూరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన బ్యాటర్ల సరసన నిలిచి రికార్డు నెలకొల్పాడు. నిర్ణయాత్మక వన్డేలోనూ సీనియర్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లి బెంచ్‌కే పరిమితమయ్యారు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్(85), సంజు శాంసన్(51; 421బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సర్లు ధనా ధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కారు. చివర్లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా(70నాటౌట్; 52బంతుల్లో 4ఫోర్లు, 5 సిక్సర్లు) స్ఫూర్తి దాయక ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(35; 2ఫోర్లు, 2 సిక్సర్లు) బ్యాట్ ఝుళిపించాడు. దీంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 351పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లు షెఫర్డ్‌కు రెండు, జోసెఫ్, మోటీ, కరియన్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

రుతురాజ్, ఉనాద్కత్‌కు చోటు

టీమిండియా మేనేజ్‌మెంట్ రెండు మార్పులు చేసింది. రెండో వన్డేలో ఆడిన అక్షర్ పటేల్, ఉమ్రాన్ మాలిక్‌లను బెంచ్‌కు పరిమితం చేసి రుతురాజ్ గైక్వాడ్, జయదేవ్ ఉనాద్కట్‌లకు చోటు కల్పించింది. టాస్‌కు వచ్చిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. డిసైడర్ మ్యాచ్‌లో సత్తా చాటేందుకు కుర్రాళ్లంతా ఉత్సాహంగా ఉన్నారని, పిచ్ కూడా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని అన్నాడు. ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని తప్పక ఉంచుతామని తెలిపాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో ప్రయోగాలకు ఈ సిరీస్‌ను వాడుకుంటున్న టీమిండియా.. కోహ్లి, రోహిత్‌లకు రెస్ట్ ఇచ్చి మరీ బెంచ్ బలాన్ని పరీక్షిస్తోంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరొక మ్యాచ్ గెలవడంతో ఈ మ్యాచ్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకే సిరీస్ దక్కనుంది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన వెస్టిండీస్ ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉందనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ తెలిపాడు. ఎలాంటి మార్పులు లేకుండా విన్నింగ్ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే నిలకడగా రాణించడం ముఖ్యమని తెలిపాడు.



స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (స్టంప్)హోప్ (బి)కరియన్ 77, శుభ్‌మన్ (సి)కరియన్ (బి)మోటీ 85, రుతురాజ్ గైక్వాడ్ (సి)కింగ్ (బి)జోసెఫ్ 8, సంజు (సి)హెట్‌మెయిర్ (బి)షెపర్డ్ 51, హార్దిక్
సూర్యకుమార్

వికెట్ల పతనం: 1/143, 2/154, 3/223, 4/244

బౌలింగ్: సీలెస్
మయర్స్
జోసెఫ్
మోటీ
షెపర్డ్
కరియన్



రికార్డుపుటల్లో ఇషాన్..

మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా మూడు అర్ధసెంచరీలు కొట్టి ఆటగాళ్ల జాబితాలో భారత వికెట్ కీపర్, ఓపెనర్ ఇషాన్ కిషన్ చేరాడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ బాదిన ఇషాన్.. తొలి వన్డేలో 52, రెండో వన్డేలో 55పరుగులతో సత్తా చాటాడు ఈ క్రమంలో మూడో వన్డేలోనూ అర్ధసెంచరీ పూర్తి చేసుకొని ఈ రికార్డును సాధించిన ఆటగాళ్ల జాబితాలో చేరాడు. మొత్తమ్మీద 64బంతులు ఎదుర్కొన్న ఇషాన్ 8ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 77 పరుగులు చేసి కరియా బౌలింగ్‌లో షాయ్ హోప్‌కు క్యాచ్ ఇచ్చి పెవీలియన్‌కు చేరాడు.

వరుసగా మూడు వన్డేల్లో అర్ధసెంచరీలు కొట్టిన భారత బ్యాటర్లు..

1. కృష్ణమాచారి శ్రీకాంత్ : శ్రీలంకపై(1982)
2. దిలీప్ వెంగ్‌సర్కార్ : శ్రీలంకపై(1985)
3. మహ్మద్ అజహరుద్దీన్ : శ్రీలంకపై(1993)
4. ఎంఎస్ ధోనీ : ఆస్ట్రేలియాపై(2019)
5. శ్రేయస్ అయ్యర్ : న్యూజిలాండ్‌పై(2020)
6. ఇషాన్ కిషన్ : వెస్టిండీస్‌పై(2023)

రాయపాటి ఇండ్లపై ఈడీ దాడులు

- గుంటూరు, హైదరాబాద్‌లో ట్రాన్స్‌ట్రాయ్ డైరెక్టర్ల ఇళ్లలో తనిఖీలు

గుంటూరు : బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఎగవేతకు పాల్పడిన కేసులో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ డైరెక్టర్ల ఇళ్లపై ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు మంగళవారం గుంటూరు, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించారు. గుంటూరు లక్ష్మీపురంలోని మాజీ ఎంపి రాయపాటి సాంబశివరావు నివాసంలో ఇడి బృందం పలు రికార్డులను పరిశీలించింది. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రాయపాటి నివాసం, మరో డైరెక్టర్ మలినేని సాంబశివరావు నివాసంలో కూడా తనిఖీలు జరిగాయి. మొత్తం 15 బృందాలు వేర్వేరు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాయి. రుణాల ఎగవేత కేసులో సిబిఐ ఇప్పటికే రాయపాటితోపాటు పలువురిపై కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఇడి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. 13 రకాల కంపెనీల పేరుతో రూ.9 వేల కోట్ల వరకు రుణాలు తీసుకున్నారని, ఒక అవసరం కోసం రుణం తీసుకుని మరో అవసరం కోసం వినియోగించారని, కొన్ని డొల్ల కంపెనీలను రికార్డుల్లో చూపించి రుణాలు తీసుకుని ఆ తర్వాత ఆ సొమ్మును వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. రుణాలు, వడ్డీతో సహా ప్రస్తుతం రూ.36 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని చెబుతున్నారు. 2001లో రాయపాటి సాంబశివరావు నేతృత్వంలో ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీ ప్రారంభమైంది. 2017 వరకు డైరెక్టరుగా ఉన్న మలినేని సాంబశివరావు ఆధ్వర్యంలో మనీ లాండరింగ్ జరిగినట్టు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దాదాపు 13 బ్యాంకుల నుంచి రుణాలు పొంది ఎగవేతకు పాల్పడిన కేసులో ప్రస్తుతం ఇడి దర్యాప్తు చేస్తోంది. ఈ కంపెనీ బ్యాంకు ఖాతాల నుంచి సింగపూర్‌కు నిబంధనలకు విరుద్ధంగా నగదు బదిలీ అయినట్టు ఇడి అధికారులు గుర్తించారు.



మణిపూర్ అంశంపై భేటీకి రాష్ట్రపతి ఓకే

- నేడు ప్రతిపక్ష నేతలతో సమావేశం

న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండపై విపక్షాల ఆవేదనను ఆలకించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అంగీకరించారు. మణిపూర్ అంశంపై చర్చించేందుకు బుధవారం 11.30 గంటలకు విపక్ష ఎంపీలతో సమావేశమయ్యేందుకు ముర్ము సమయం కేటాయించారు. గత రెండు నెలలుగా మణిపూర్ అట్టుడుకుతుండగా ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండపై చర్చించేందుకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్షాలు పార్లమెంట్‌లో పట్టుబడుతున్నాయి. మణిపూర్ పరిస్థితిపై ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ వేదికగా ప్రకటన చేయాలని కూడా విపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. కాషాయ సర్కార్ ఏలుబడిలో ఉన్న మణిపూర్‌లో హింస అదుపుతప్పడంతో పలువురు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

సౌదీ అరేబియా నేతృత్వంలో ఉక్రెయిన్ శాంతి చర్చలు

ఉక్రెయిన్ యుద్ధ విరమణకు ఆగస్టు 5,6 తేదీలలో సౌదీ అరేబియాలోని జెడ్డా నగరం వేదికగా శాంతి చర్చలు జరగనున్నాయని వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. ఈ అంతర్జాతీయ శాంతి చర్చలలో పాల్గొనటానికి ఇప్పటికే 30దేశాలను ఆహ్వానించటం జరిగింది. ఈ సమావేశంలో అమెరికా తరఫున జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లీ వాన్ పాల్గొంటున్నాడు. యూరోపియన్ యూనియన్, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు ఈ సమావేశంలో పాల్గొనబోతున్నాయి. ఈ సమావేశానికి రష్యాను ఆహ్వానించటంలేదనే విషయం గమనార్హం.

ఈ సమావేశంలో పాల్గొనేందుకు చైనాను ఒప్పించవచ్చనే ఆలోచనతో చైనాతో సత్సంబంధాలు కలిగిన సౌదీ అరేబియాను వేదికగా చేయటం జరిగిందని భావిస్తున్నారు. అయితే చైనా ఈ సమా వేశంలో ఎంతవరకు పాల్గొంటుదనే విషయం ఇంకా స్పష్టం కాలేదు. డెన్మార్క్ రాజధాని కోపెన్హాగెన్ లో జూన్ చివరన జరిగిన సమావేశానికి కొనసాగింపుగా ఈ సమావేశం జరుగుతుంది. వర్ధమాన దేశాల లో ప్రధానమైనవన్నీ ఉక్రెయిన్ యుద్ధంపైన తటస్థంగా ఉన్నందున వాటిని తమకు అనుకూలంగా మార్చుకు నేందుకు డెన్మార్క్‌లో సమావేశం నిర్వహించటం జరిగింది.

ఈ సంవత్సరం చివరికల్లా మరింత విస్తృతమైన అంతర్జాతీయ శాంతి సదస్సు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని, సమస్య పరిష్కారా నికి అవసరమైన నియమాల రూపకల్పన జరుగుతుందని జెడ్డా శాంతి చర్చల నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ నియమాలు రష్యా ఉక్రెయిన్ ల మధ్య జరగనున్నశాంతి చర్చలకు ప్రాతిపధిక అవుతాయని, అవి ఉక్రెయిన్ కు అనుకూలంగా ఉంటాయని జెడ్డా సమావేశం నిర్వాహకులలో క్రియాశీలంగావున్న దౌత్యవేత్తలు అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధ సమస్యను పరిష్కరించేందుకు సౌదీ అరేబియాలో జరగనున్న సమావేశంతోసహా చేసే ఎటువంటి ప్రయత్నాన్నయినా ఇరాన్ సమర్ధిస్తుందని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రతినిధి నాస్సర్ కనానీ ఛాఫీ అన్నాడు.



జెడ్డాలో జరగనున్న శాంతి చర్చలు ప్రధానంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడీమీర్ జెలెన్ స్కీ ప్రతిపాదించిన 10 అంశాల చుట్టూ జరుగుతాయని భావిస్తున్నారు. ఉక్రెయిన్ ఆక్రమిత ప్రాంతాలనుంచి రష్యా వైదొలగాలని, నష్ట పరిహారం చెల్లించాలని, యుద్ధ నేరాల ట్రిబ్యునల్ విచారణకు లోబడాలని ఉక్రెయిన్ రష్యాను డిమాండ్ చేస్తోంది. అయితే ఈ ప్రతిపాదనలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవని, అవాస్తవికమైన అంచనాలతో కూడి వున్నాయని రష్యా పదేపదే తిరస్కరిస్తోంది.

ఈలోపు జెడ్డా సమావేశాన్ని, ఆ సమావేశంలో జరగనున్న చర్చలను పరిశీలించనున్నట్టు రష్యా ప్రకటించింది. "ఈ సమావేశంలో ప్రతిపాదింపబడే లక్ష్యాలను, నిర్వాహకులు చేసే చర్చల సరళిని చూడవలసివుంది.

యుద్ధానికి దారితీసిన సమస్యలకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు చేసే ఎటువంటి చొరవనైనా రష్యా అభినందిస్తుంది" అని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రీ పెష్కోవ్ అన్నాడు. ఉక్రెయిన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు చేసే ఎటువంటి ప్రతిపాదననైనా రష్యా పరిశీలిస్తుందని, అయితే ఉక్రెయిన్, అమెరికా, నాటో దేశాలు రష్యాతో చర్చించటానికి సుముఖంగా లేవని రష్యా అధ్యక్షుడు వ్లాడీమీర్ పుతిన్ స్పష్టం చేశాడు.

'చైనా నుంచి వేరుపడే వ్యూహం' తమకు సమ్మతం కాదు: ఫ్రెంచ్ మంత్రి

భద్రతా కారణాల రీత్యా చైనా నుంచి 'వేరుపడాల'అని తమకు అందుతున్న సూచనలను ఫ్రాన్స్ తిరస్కరిస్తుందని ఫ్రెంచ్ ఆర్థిక మంత్రి బ్రూనో లీ మైర్ ప్రకటించాడు. చైనా మార్కెట్ తమకు మరింతగా అందుబాటులో ఉండాలని, ఆ దేశంతో మరింత మెరుగైన వాణిజ్య సంబంధాలను ఫ్రాన్స్ కోరుతుందని ఆయన చెప్పాడు. "మేము వేరుపడాలనే ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. వేరు పడటం ఒక భ్రమ" అని బీజింగ్ లో చైనా ఉప ప్రధాని హే లైఫెంగ్ తో చర్చలు జరిపాక ప్రకటించాడు.



ఫ్రాన్స్ అవగాహనలో అమెరికా, ఐరోపా, చైనా ఆర్థిక వ్యవస్థలను వేరు చేయటం సాధ్యపడదు. వీటన్నిటికీ చైనా మార్కెట్ కీలకంగా ఉంటుంది. అమెరికా చైనాపట్ల అత్యంత ప్రతికూలంగావున్న స్థితిలో చైనా, యూరోపియన్ యూనియన్ ల పరస్పర సహకారానికి ప్రాధాన్యత పెరిగింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆర్థిక బలత్కాలకు పాల్పడుతోందని అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆరోపిస్తున్నాయి. చైనా వ్యతిరేక విధానాలను ముందుకు తేవటానికి అమెరికా వాణిజ్య నిబంధనలను ఆయుధీకరిస్తోందని చైనా ఆరోపిస్తోంది.

అయితే చైనాపైన ఆధారపడటాన్ని తగ్గించుకోవటానికి ఆర్థిక వ్యవస్థలను వేరుచేయటం నుంచి ప్రమాదాన్ని తగ్గించుకునే, వికేంద్రీకరించుకునే లక్ష్యంవైపు పశ్చిమ దేశాలు అడుగులు వేస్తున్నాయి. ఈ అవగాహన జపాన్ లో జరిగిన జి-7 దేశాల సంయుక్త ప్రకటనలో ప్రతిబింబించింది. ఈ సమావేశం 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చైనా విక్రుతీకరించింది' అని ఆరోపించింది. పశ్చిమ దేశాలు 'ప్రచ్ఛన్న యుద్ధ మనస్తత్వం'తో తనపైన బురద జల్లుతున్నాయని ఈ ఆరోపణలను తిరస్కరిస్తూ చైనా ప్రకటించింది.

బిజినెస్

హీరో మోటో ఛైర్మెన్‌పై పీఎంఎల్ఏ కేసు



- ముంజల్ నివాసాల్లో ఈడీ దాడులు
- పడిపోయిన షేర్ల ధరలు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహన కంపెనీ హీరో మోటో కార్ప్ ఛైర్మన్ పవన్ ముంజల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసును నమోదు చేసిందని సీఎన్‌బీసీ ఓ కథనంలో వెల్లడించింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో సోమవారం ముంజల్‌కు చెందిన నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు చేసింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ ఫిర్యాదు మేరకు ఈడీ అధికారులు ఢిల్లీ సహా గురుగ్రామ్ తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. పవన్ ముంజల్ సన్నిహితుల్లో ఒకరు సరైన పత్రాలు లేకుండా విదేశీ కరెన్సీ తరలిస్తూ డీఆర్ఐ అధికారులకు పట్టుబడడంతో ఈ దాడులు జరుగుతున్నట్టు తెలిసింది. మరోవైపు హీరో మోటోకార్ప్ బినామి కంపెనీలు ఏర్పాటు చేసి నిధులు మళ్లిస్తున్నట్టు ఆరోపణలూ వచ్చాయి. ఈ నేపథ్యంలో జూన్ 17న ఒక కీలక కంపెనీతో హీరో మోటో కార్ప్‌కు ఉన్న సంబంధాలపై విచారణకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. గతేడాది సైతం పన్ను ఎగవేత ఆరోపణలతో హీరో మోటోకార్ప్‌పై ఆదాయపు పన్ను శాఖ దాడులు చేసింది. ఈ దాడుల నేపథ్యంలో మంగళవారం బీఎస్ఈలో హీరో మోటో షేర్ 3.14 శాతం పతనమై రూ.3,103 వద్ద ముగిసింది. ప్రస్తుత ఏడాది జులైలో హీరో మోటో కార్ప్ అమ్మకాలు 12.18 శాతం పతనమై 3,91,310 యూనిట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే మాసంలో ఏకంగా 4,45,580 యూనిట్ల అమ్మకాలు చేసింది.

88 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి

- బ్యాంక్‌లకు చేరాయన్న ఆర్బీఐ



ముంబయి : ప్రస్తుత ఏడాది జులై 31 నాటికి 88 శాతం మేర రూ.2,000 నోట్లు బ్యాంక్‌లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వెల్లడించింది. వీటి మొత్తం విలువ రూ.3.14 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది. ఇంకా 42వేల కోట్ల విలువైన రూ.2వేల నోట్లు చెలామణీలో ఉన్నాయని.. ఆ మొత్తం బ్యాంక్‌లకు చేరలేదని తెలిపింది. మే 19న ఆర్బీఐ రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ నాటికి మొత్తం రూ.3.56 లక్షల కోట్ల విలువ చేసే రూ.2,000 నోట్లు మార్కెట్‌లో ఉన్నాయి. వీటి మార్పిడికి సెప్టెంబర్ 30 వరకు ఆర్బీఐ గడువు ఇచ్చింది. ఇప్పటి వరకు వెనక్కి వచ్చిన మొత్తం నోట్లలో 87 శాతం డిపాజిట్ల రూపంలోనే వచ్చాయని ఆర్బీఐ తెలిపింది. మిగితా 13 శాతం మాత్రమే వేరే నోట్లతో మార్పిడి చేసుకున్నారు. ఈ రెండు నెలల్లోనే మిగతా నోట్లను మార్చుకోవాలని ఆర్బీఐ ప్రజలకు సూచించింది.

టాక్ షో ఎర్త్ సిరీస్ : కన్జర్వేషన్ మేటర్స్‌ను ప్రారంభించిన డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రముఖ ప్రకృతి పరిరక్షణ సంస్థ డబ్ల్యూడబ్ల్యూఎఫ్- ఇండియా తమ టాక్ షో ఎర్త్ సిరీస్: కన్జర్వేషన్ మేటర్స్‌ను ప్రారంభించింది. ఇది క్లిష్టమైన పర్యావరణ సమస్యలను తీర్చటం, వన్యప్రాణుల పరిరక్షణ లక్ష్యంగా చేసుకుంది. కార్యక్రమంలో భాగంగా, ప్రముఖ పక్షి శాస్త్రవేత్త సంరక్షకుడు డాక్టర్. అసద్ రహ్మానీ యాన్ అమేజింగ్ వరల్డ్ ఆఫ్ బర్డ్స్ అనే అంశంపై తన ప్రారంభ ప్రసంగాన్ని చేశారు. తన ప్రసంగం ద్వారా, డాక్టర్ రహ్మానీ చెరగని ప్రభావాన్ని కలిగించటం మాత్రమే కాదు, వన్యప్రాణుల సంరక్షణ కోసం సామూహిక సామాజిక విలువల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం ద్వారా ఆహూతులకు ఆలోచననూ రేకెత్తించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ కో-చైర్మన్, మేనేజింగ్ ప్రసాద్ రచించిన తాజా పుస్తకం బర్డ్స్ అండ్ బిలీఫ్స్ ని విడుదల చేయడం ద్వారా ఈ విశిష్ట కార్యక్రమం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ అసద్ రహ్మానీ మాట్లాడుతూ... అందించడానికి, జి వి ప్రసాద్ తాజా పుస్తకం ఆవిష్కరణలో భాగమవ్వడానికి తనను ఆహ్వానించడాన్ని ఒక గౌరవంగా భావిస్తున్నానన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పక్షులు వున్నాయి, వీటిని సాధారణంగా పరిశీలించటం, అనేక మందిలో ప్రకృతి అద్భుతాల పట్ల ఆసక్తిని రేకెత్తిస్తాయని డాక్టర్ అసద్ రహ్మానీ అన్నారు.

రన్ వేపై మెరుపులు మెరిపించిన కోల్కతాకు చెందిన బదాలియా డైమండ్స్

నవతెలంగాణ - హైదరాబాద్

రోహిత్ గాంధీ, రాహుల్ ఖన్నాలు తమ తాజా కలెక్షన్ ఈక్వినాక్స్ ని ఎఫ్‌డీసీఐ ఇండియా ఆవిష్కరించారు.శోభితా ధూళిపాళ, ఇషాన్ ఖట్టర్ షో స్టాపర్లుగా ఈ కలెక్షన్ తో ర్యాంప్ పై హొయలొలికించారు. కోల్కతా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బదాలియా డైమండ్స్, మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకమైన ఇండియా కోచర్ వీక్ లో మెరుపులు మెరిపించింది. శశి భాయ్, గోలు భాయ్ చే అభివృద్ధి చేయబడిన నాలుగు తరాల కుటుంబ-సహజ వజ్రాల ఆభరణాల బ్రాండ్ బదాలియా డైమండ్స్. ఈసందర్భంగా బదాలియా డైమండ్స్కు చెందిన గోలు బదాలియా మాట్లాడుతూ... అత్యుత్తమ ఆధునిక కళ, ఫ్యాషన్, జ్యువెలరీ డిజైన్ ను ఈ షో అందించిందన్నారు. ఈ అద్భుతమైన ప్రదర్శన కోసం రోహిత్ గాంధీ ప్లస్ రాహుల్ ఖన్నాతో వారి అధికారిక జ్యువెలరీ భాగస్వా ములుగా చేతులు కలిపినందుకు సంతోషిస్తున్నామన్నారు. బదాలియా డైమండ్స్ బై శశి భాయ్ అండ్ గోలు భాయ్ డైరెక్టర్ ఇషితా బదాలియా మాట్లాడుతూ... తమ సెలెస్టియల్ కలెక్షన్స్ స్టార్ట్ నెక్లెస్ అనేది వెన్నెల రాత్రిలో నక్షత్రాల నృత్యానికి అద్దం పట్టే వజ్రాల క్లిష్టమైన అమరిక అన్నా రు. గెలాక్సీ లాకెట్టు అనేది విశ్వం, అద్భుతం, రహస్యం, భావాన్ని రేకెత్తిస్తూ, తిరుగుతున్న కాస్మిక్ ప్లస్ రాహుల్ నెబ్యులాల అద్భుత ప్రదర్శన అన్నారు. తమ డిజైన్లు రోహిత్ గాంధీ ఖన్నా ఈక్వినాక్స్ కోచర్ 23 కలెక్షనన్ను సంపూర్ణం చేశాయని అన్నారు. డిజైనర్లు రోహిత్ గాంధీ, రాహుల్ ఖన్నాలు మాట్లాడుతూ... విశ్వాసం, కల్పిత కథల సమ్మేళనం ఈక్వినాక్స్ కలెక్షన్ అన్నారు.

పోకో పాడ్స్‌ను విడుదల చేసి ఏఐఓటీ స్పేస్ లోకి ప్రవేశించిన పోకో

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు టెక్నాలజీ బ్రాండ్లలో ఒకటైన పోకో ఇండియా, పోకో పాడ్స్ను విడుదల చేసి టీడబ్ల్యుఎస్ విభాగంలోకి అడుగు పెట్టింది. నిజంగా లీనమయ్యే శ్రవణ అనుభవం కోసం తయారు చేయగా, పోకో పాడ్లు సాటిలేని మేటి డైనమిక్ ఆడియో పనితీరును, శక్తివంతమైన బాసును అందించేలా రూపొందించారు. పోకో పాడ్లు ఫ్లిప్కార్ట్లో ఈనెల జూలై 29 నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఈసందర్భంగా పోకో ఇండియా కంట్రీ హెడ్ హిమాన్షు టాండన్ మాట్లాడుతూ... ప్రతి భారతీయుడిని ప్రీమియం టెక్నాలజీతో శక్తివంతం చేయాలనే దృక్పథంతో తాము పోకో పాడ్లను విడుదలతో ప్రారంభించి భారతీయ ఏఐఓటి స్పేస్‌లోకి సగర్వంగా ప్రవేశిస్తున్నామన్నారు. అత్యాధునిక ఆవిష్కరణ, వేగవంతమైన కనెక్టివిటీ, మేటి ఆడియో పనితీరుకు పోకో పాడ్లు ఒక కచ్చితమైన కలయిక అన్నారు.

ఐడీఎఫ్ సీ ఫస్ట్ బ్యాంక్ లాభం రూ. 765 కోట్లు

నవతెలంగాణ - హైదరాబాద్

జూన్ త్రైమాసికంలో ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ రూ. 765కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాల లాభం రూ.474కోట్ల నుంచి 45శాతం వృద్ధి చెంది రూ.1427 కోట్లకు చేరింది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ఎస్ఐఐ) రూ.2751కోట్ల నుంచి 36శాతం పెరిగి రూ.3475కోట్లకు చేరింది. స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్పీఏలు) 3.36శాతం నుంచి 2.17శాతానికి తగ్గాయి. నికర నిరర్ధక ఆస్తులు 1.30 శాతం నుంచి 0.70శాతానికి పరిమితమయ్యాయి. తమ రిటైల్ డిపాజిట్లు పెరుగుతున్నాయి. బలమైన సానుకూల బ్రాండ్, విలువలు, స్నేహపూర్వక ఖాతాదారు ఉత్పత్తులు, డిజిటల్ ఆవిష్కరణలు ఇందుకు దోహదం చేస్తున్నాయని బ్యాంక్ ఎండీ, సీఈఓ వి.వైద్యనాథన్ వెల్లడించారు. బ్యాంక్ ఫండెడ్ అసెట్స్ రూ.1,37,663కోట్ల నుంచి 25శాతం పెరిగి రూ.1,71,578కోట్లకు చేరాయి.